గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ



అధికారులతో సమీక్ష జరుపుతున్న ఎమ్మెల్యే నసీర్

సంక్షేమ పథకాలను సక్రమంగా అందించండి

● తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

గుంటూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): పేదలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా అధికారుల చర్యలు తీసుకోవాలని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో సాంఘిక, బీసీ, గిరిజన సంక్షేమ, ఎస్టీ, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ జిల్లా అధికారులతో సోమవారం ఆయన సమీక్షా నిర్వహించారు. ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ స్కూల్ బిల్డింగును మాజీ ఎమ్మెల్యే ముస్తఫా గాలికి వదిలేసాడని, ఆరు నెలల్లో పూర్తిచేసి అందించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి మధుసూదన్‌రావు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శిరీష, బీసీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీబాయి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ప్రేమకుమారి, రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్ పద్మజా పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గల్లా మాధవి

పారిశుధ్య కార్మికులకు అండగా ఉంటా

● పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి

గుంటూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులకు అన్ని విధాలా అండగా ఉంటానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి హామీఇచ్చారు. పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆమెను పలువురు పారిశుధ్య కార్మికులు కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేమని, వారు లేనిదే ప్రజారోగ్యం లేదన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో కార్మికుల సమస్యలు అన్ని పరిష్కారం అవుతాయని ఆమె భరోసానిచ్చారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరిస్తా ..

దివ్యాంగ పింఛనుదారులను గత ప్రభుత్వం అన్యాయంగా తొలగించడం హేయమయిన చర్య అని గల్లా మాధవి విమర్శించారు. నియోజకవర్గంలోని క్యాంపు కార్యలయంలో సోమవారం ఆమె ప్రజాసమస్యలు, వినతి పత్రాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాసమస్యలతో పాటు పెన్షన్ల తొలగింపు వినతిపత్రాలు అధికంగా వచ్చాయని తెలిపారు. బాధితుల వినతులు పరిశీలించి, అర్హులైనవారికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు.

టైపురైటింగ్, షార్ట్‌హ్యాండ్ ఇనిస్టిట్యూట్స్ అసోసియేషన్ నేతల వినతి

తమ సమస్యలు పరిష్కరించాలని టైపురైటింగ్ అండ్ షార్ట్‌హ్యాండ్ ఇనిస్టిట్యూట్స్ అసోసియేషన్ నేతలు ఎమ్మెల్యే గల్లా మాధవికి సోమవారం వినతి పత్రం అందజేశారు. సమావేశంలో ప్రధానకార్యదర్శి మూర్తి, జోనల్ కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఓంకార్స్ రాము, స్వర్ణప్రతాప్, సాయిప్రియ జగదీశ్ వల్లి శరవణ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఇసుక పాలసీ హర్షణీయం

● గృహ నిర్మాణాలు పుంజుకుంటాయని ఆశిస్తున్నాం

● నేషనల్ రియల్‌ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ క్యాపిటల్ జోన్ అధ్యక్షుడు నాగ వంశీ

గుంటూరు(కార్పొరేషన్), జూలై 8 : చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీమేరకు నూతన ఇసుక పాలసీ విధానాన్ని తీసుకురావడం హర్షణీయమని నేషనల్ రియల్‌వేస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ క్యాపిటల్(నరేడ్కో) జోన్ అధ్యక్షులు పెరవలి నాగ వంశీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేసిన ఇసుక పాలసీతో ఐదేళ్లపాటు రియల్ వేస్టేట్ బిల్డర్ అసోసియేషన్ వారితో పాటు. గృహాలు నిర్మాణం చేపట్టే ప్రతి పేదవాడు తీవ్రంగా నష్టపోయారన్నారు. రాష్ట్రంలో నిర్మాణ రంగాలతో పాటు వివిధ వృత్తులవారు, సిమెంటు, ఐరన్ పరిశ్రమల వారు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రస్తుత ఉచిత ఇసుక పాలసీ విధానంతో ప్రతి సామాన్యుడికి ఇసుకను అతి తక్కువ ధరకు అందేలా చేయటం ఎంతో గొప్ప విషయమన్నారు. ఇందుకుగాను ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఆర్గనైజేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రకటన ఇచ్చిన వారిలో నరేడ్కో కార్యదర్శి వి శ్రీనాథ్, వై దుర్గాప్రసాద్, ఎస్ మధుసూదన్‌రెడ్డి, ఎన్.శ్రీనివాస్‌కుమార్, కే.హరి శంకర్ రెడ్డి, గద్దె తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

భువనమ్మను అవమానించిన

వలల్లభనేని వంశీని అరెస్ట్ చేయాలి

● గుంటూరులో మీడియాతో మేయర్ మనోహర్ నాయుడు

గుంటూరు (కార్పొరేషన్), జూలై 8 : అసెంబ్లీలో నారా భువనేశ్వరి పట్ల అవమానకరంగా మాట్లాడిన గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తక్షణమే చేయాలని గుంటూరు నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు తెలిపారు. సోమవారం గుంటూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా వల్లభనేని వంశీ చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలాగా ఉన్నాయన్నారు. భువనమ్మ తల్లి పట్ల ఆ విధంగా వ్యాఖ్యానించటం ఎంతో బాధాకరమైన విషయమని ఆయన తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైన రోజు జూన్ 4న మధ్యాహ్నం మూడు గంటలకు ఆంధ్ర పోలీసులు వంశీని కోదాడ దాటించారని, అక్కడి నుంచి అదే రోజు రాత్రి మూడు గంటలకు హైదరాబాద్ నుంచి అమెరికా వెళ్లిపోయారని తెలిపారు. ఎన్నికల ముందు రెడ్ పుస్తకంలో నోట్ చేసుకున్నాం అన్న లోకేశ్, చంద్రబాబునాయుడులు వంశీ విషయంలో ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వైసీపీకి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీలపై దాడులు చేస్తున్నారని, కేసులు పెడుతున్నారని అన్నారు. కానీ అసెంబ్లీ సాక్షిగా అవమానకరంగా మాట్లాడిన వంశీని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు, లోకేశ్‌లు స్పందించి అమెరికాలో ఉన్న వల్లభనేని వంశీకి రెడ్ కార్నర్, లుక్ అవుట్ నోటీసులు జారీ చేయించాలని, తక్షణమే ఇండియాకు పిలిపించాలని మనోహర్ కోరారు. అసెంబ్లీలో మహిళలపట్ల ఆ విధంగా మాట్లాడటం తోనే వైసీపీలోని కొందరు నాయకులు పట్ల ప్రజలకు వ్యతిరేక భావం కలిగిందన్నారు. ఇప్పటికైనా వంశీని అరెస్ట్ చేస్తేనే మరో మహిళపట్ల ఎవరు ఆ విధంగా మాట్లాడకుండా ఉంటారన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు, జూలై 8: విద్యుత్ లైన్‌ల నిర్వహణలో భాగంగా మంగళవారం ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నాగలక్ష్మీ నగర్, యానాది కాలనీ, గొలుసు కొండలరావునగర్, ముగ్దుం నగర్, దుర్గా నగర్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు గుంటూరు టౌన్-4 డిఈఈ పీహెచ్‌ఖాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉపకార వేతనాలు పంపిణీ

గుంటూరు సిటీ, జూలై 8 : నగరం లోని 25 మంది పేద విద్యార్థులకు ది గుంటూరు ఐరన్, హార్డ్వేర్, పెయింట్స్ మర్చంట్స్ అసోసియేషన్ తరపున ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. బ్రాడీపేట లోని అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు. అనంతరం అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కొప్పురావూరి నాగార్జున ప్రసాదు, అధ్యక్షుడిగా కొమ్మినేని సీతారామయ్య, ఉపాధ్యక్షుడుగా తాడికొండ శ్రీనివాసరావు, కార్యదర్శిగా కోట దుర్గారావు, సహాయ కార్యదర్శులను కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

పని ప్రదేశాల్లో మహిళలకు భద్రత కల్పించాలి

● కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

● మహిళలపై లైంగిక హింస, వేధింపుల నివారణపై అవగాహన



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు సిటీ, జూలై 8 : పని ప్రదేశాల్లో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలపై లైంగికహింస, వేధింపులు (నివారణ, నిషేధం)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి స్థానిక ఫిర్యాదుల కమిటీ, అంతరంగిక ఫిర్యాదుల కమిటీల ఉద్దేశ్యం కమిటీ సభ్యుల నియామకము, పని ప్రదేశం అంటే ఏమిటి, అంతరంగిక ఫిర్యాదుల కమిటీ ఎంక్వయిరీ విధివిధానాలు, కమిటీ కాల పరిమితి, ఏదైనా ఫిర్యాదు నమోదైతే ఎంక్వయిరీ, విధించు శిక్షలు, బాధితులకు ఎటువంటి సహాయ సహకారాలు లభిస్తాయి వంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. స్థానిక ఫిర్యాదుల కమిటీ, అంతర్గత ఫిర్యాదుల కమిటీ గూరించి ప్రతి అధికారి అవగాహన కలిగి ఉండాలని, తమ కార్యాలయాల్లో మహిళలకు సురక్షిత పని వాతావరణం కలిగించే టట్లుగా వ్యవహరించాలని ఆదేశించారు.

జిల్లాలో మహిళల పని ప్రదేశాలలో అంతరంగిక ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ నాగలక్ష్మి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ శిక్షణా, అవగాహన కార్యక్రమంలో లీగల్ కౌన్సిలర్ విజయలక్ష్మి పీపీటీ చట్టంలోని అన్ని అంశాలను కూలంకుషంగా వివరించారు.

కార్యక్రమంలో మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారి ఉమాదేవి, జడ్పీ డిప్యూటీ సీఈవో మోహన్ రావు, డీఆర్డీఏ, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్, వేణుగోపాల్, డీఎం హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మీ, పంచాయతీరాజ్ ఎస్ఈ గుర్రం బ్రహ్మయ్య, సీపీవో శేషశ్రీ, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూదన్, డీఈవో శైలజ, జిల్లా ఉపాధి అధికారి రఘు, జీజీహెచ్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ జేడీ నున్న వెంకటేశ్వర్లు, ఎల్డీఎం మహీపాల్‌రెడ్డి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాల పేర మోసం

● గ్రీవెన్స్‌లో ఎస్పీని ఆశ్రయించిన బాధితులు

గుంటూరు, జూలై 8 : ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని తమనుంచి డబ్బులు తీసుకొని మోసం చేశాడంటూ పాతగుంటూరుకు చెందిన బాధితులు సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు.. పాత గుంటూరుకు చెందిన తాడికొండ వైష్ణవి అనే యువతికి దేవరపల్లి రత్నం అనే వ్యక్తి ద్వారా స్తంభాలగరువుకు చెందిన ఐలా సాంబశివ పరిచయమయ్యాడు. కలెక్టరేట్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఆమె నుంచి రూ. 2.5 లక్షలు తీసుకున్నాడు. అలాగే పాత గుంటూరు చెందిన దండే కాళీకృష్ణ అనే యువకుడికి బ్యాక్‌లాగ్ పోస్ట్ ఇప్పిస్తానని చెప్పి రూ. 3.5 లక్షలు తీసుకున్నాడు. డబ్బులు తీసుకొని సుమారు మూడేళ్లు గడుస్తున్నా ఇంతవరకు ఉద్యోగం రాక పోగా తమ డబ్బు తమకు తిరిగి ఇవ్వాలని అడుగుతుంటే ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడని బాధితులు ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

క్యాటరింగ్ కాంట్రాక్టు పేరుతో ఘరానా మోసం

వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో క్యాటరింగ్ కాంట్రాక్ట్ ఇస్తానని ఓ సైబర్ నేరగాడు వరుస మోసాలకు పాల్పడుతున్నాడు. దీంతో నగరంలోని కొత్తపేట గణేష్‌రావు వీధికి చెందిన బీ.హరిబాబు అనే క్యాటరింగ్ నిర్వాహకుడు సోమవారం ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించాడు. ఈనెల 3న వెలగపూడి సచివాలయం నుంచి అని చెప్పి ఓ వ్యక్తి తనకు ఫోన్‌చేసి సచివాలయంలో ఎమ్మెల్యే, ఎంపీలకు భోజన, ఫలహారాలు అందించే కాంట్రాక్టు ఉందని చెప్పాడన్నారు. ఇందుకు గాను వెండర్ కోడ్ తీసుకోవాలని చెప్పాడన్నారు. వెండర్ కోడ్ లేకుండా ఆహార పదార్థాలులోనికి అనుమతించరన్నారు. కోడ్ కావాలంటే రూ.25 వేలు డిపాజిట్ చేయాలని చెప్పాడన్నారు. తన పేరు కే.మనోహర్ అని, ముఖ్యమంత్రి కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పనిచేస్తున్నట్టు చెప్పాడన్నారు. మరో వ్యక్తి తన పేరు సంపత్ రెడ్డి అని తాను ఏపీ స్టేట్ వెండర్ నని చెప్పాడన్నారు. ఈ నెల 3న ముందుగా రూ.25 వేలు డిడి తీయాలని చెప్పారన్నారు. దీంతో తాను బ్యాంకుకు వెళ్ళగా డీడీ తీస్తే సమయం సరిపోదని తాను చెప్పిన అకౌంట్‌కు రూ.25 వేలు పంపమని చెప్పడంతో ఆయన చెప్పిన ఇమ్మండి ప్రసాద్ అనే వ్యక్తి ఎకౌంటుకు నగదు పంపానన్నారు. ఆ తర్వాత తనను సచివాలయంకు రమ్మని చెప్పగా తాను వెళ్ళగా ఆయన కనిపించలేదన్నారు. తీరా విచారిస్తే తాము మోసపోయినట్లు అర్థమైందన్నారు. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి, సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఈ ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు హరిబాబు కోరారు.

తప్పుడు రిజిస్ట్రేషన్..

సికింద్రాబాద్‌లో ఉంటున్న జంపని నాగరాజు కుమారికి గోరంట్లలో 222 చదరపు గజాల ఖాళీ స్థలం ఉంది. ఆ స్థలాన్ని నాగరాజ కుమారికి ఆమె సోదరుడు శ్రీనివాస శర్మ 2008 డిసెంబర్ 26న గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా స్థల యజమానులు ఇక్కడ అందుబాటులో లేకపోవడంతో ల్యాండ్ మాఫియా ముఠా కన్ను ఆస్థలంపై పడింది. ఆస్థలం ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయాయని నల్లపాడు పోలీస్ స్టేషన్ నుంచి సీఐ రాంబాబు పోలీస్ సర్టిఫికెట్ తీసుకున్నారు. అనంతరం నాగరాజుకుమారి స్థానంలో మరో మహిళను తీసుకెళ్లి నకిలీ ఆధార్ కార్డు సృష్టించి విజయవాడ సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామానికి చెందిన సోమిశెట్టి లీలా సుబ్రహ్మణ్యం పేరుతో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించి తన భూమిని కాజేయాలని చూస్తున్నారని బాధితురాలు వాపోయింది. ఈమోసంలో అటు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, ల్యాండ్ మాఫియా కుమ్మక్కైనట్లు ఆమె ఫిర్యాదు చేశారు.

బీజేపీ బలోపేతానికి కృషి

● డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్

గుంటూరు(తూర్పు), జూలై 8: రాజమండ్రిలో సోమవారం ప్రారంభమైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి గుంటూరు తూర్పు కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ హాజరయ్యారు. అయనతో పాటు డాక్టర్ శనక్కాయల అరుణ, అసెంబ్లీ పరిధిలోని పలు మండలాల అధ్యక్షులు దుర్గా ప్రసాదు, బత్తిన రామకృష్ణ, శ్రీను, రమణ, శ్రీనివాస్ పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరీ అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశాల్లో గుంటూరులో బీజేపీ బలోపేతానికై రూపొందించిన కార్యచరణపై ఆమెతో డాక్టర్ ఉమాశంకర్ చర్చించారు. నగరంలో బీజేపీ సభ్యత్వాన్ని ముమ్మరంగా పెంచుతామని, పార్టీ సిద్ధాంతాలను, కార్యాచరణను శ్రేణులకు వివరించి కార్యక్రమాలు చేపడతామని డాక్టర్ ఉమాశంకర్ తెలిపారు.

విద్యాశాఖ వెబ్‌సైట్‌లో

ఎన్ఎంఎంఎస్ మెరిట్‌కార్డులు

గుంటూరు(విద్య), జూలై 8: రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన జాతీయ ఉపకారవేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్)లో ఎంపిక అయిన విద్యార్థుల మెరిట్‌కార్డ్‌లు విద్యాశాఖ వెబ్‌సైట్ www.bse.ap.gov.inలో అందుబాటులో ఉన్నట్లు జిల్లా విద్యాశాకాధికారి పీ. శైలజ సోమవారం ఒక ప్రకనలో పేర్కొన్నారు. ఎంపిక అయిన విద్యార్థులు వెంటనే www.scholarships.gov.in అనే వెబ్‌సైట్‌కు వారి పేరు, పుట్టిన తేదీ, తండ్రి లేదా తల్లి పేరు మొదలగు వివరాలు, వారి ఆధార్ కార్డ్ పైన ఉన్న విధంగానే (ఒక్క అక్షరం కూడా తేడా లేకుండా) సరి చూసుకోవాలని పంపాలని సూచించారు. ఈసంవత్సరం ఆగస్టు 31 లోపు దరఖాస్తు సమర్పించి, సంబంధిత పాఠశాల నోడల్ ఆఫీసర్, జిల్లా నోడల్ ఆఫీసర్ లాగిన్‌ల ద్వారా అప్రూవల్ చేయించుకోవాలని తెలిపారు. ఇతర వివరాల కోసం సంబంధిత పాఠశాల హెచ్‌ఎంను సంప్రదించాలని డీఈవో సూచించారు.



కొరిటెపాడు వాకింగ్ ట్రాక్‌లో పైపు లైను లీకుతో తాగునీరు వృథాగా పోవడమే కాకుండా, వాకర్స్‌కూ అసౌకర్యం ఏర్పడుతున్నట్లు సోమవారం ఆంధ్రజ్యోతిలో వెలువడిన కథనానికి గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది స్పందించారు. వెంటనే పైప్ లైన్‌కు మరమ్మతులు నిర్వహించారు. తాగు నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకున్నారు.

- గుంటూరు(కార్పొరేషన్).

వైఎస్సార్‌కు వైసీపీ నేతల ఘన నివాళులు

గుంటూరు, జూలై 8: మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్య క్రమాలను వైసీపీ, కాంగ్రెస్ నేతలు సోమవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా రాజీవ్‌గాంధీభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి గారా ఉషారాణి, ఉడా మాజీ చైర్మన్ వణుకూరి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నేతలు కొరివి వినయ్‌కుమార్, అంబటి రత్తయ్య, పలువురు వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

బృందావన్ గార్డెన్స్‌లోని వైసీపీ జిల్లా కార్యా లయంలో మేయర్ కావటి మనోహర్ నాయుడు, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, మాజీ మంత్రి విడదల రజనీ, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, సీతారామాంజనేయులు, డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు, అంగడి శ్రీనివాసరావు పలువురు వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. సంగడిగుంట లాంచెస్టర్ రోడ్డు సెంటర్‌లో నున్న వైఎస్ఆర్ విగ్రహానికి వైసీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త నూరిఫాతిమా, నేతలు మద్దిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి తదితరులు నివాళులర్పించారు. వైసీపీ మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు షేక్ గౌస్ ఆధ్వర్యంలో శ్రీనివాసరావుపేట 60 అడుగుల రోడ్డులో వైఎస్సార్ జయంతి నిర్వహించారు.



నివాళులర్పిస్తున్న నూరిఫాతిమా తదితరులు

కార్పొరేషన్‌లో జీపీఆర్ఎస్‌కు 76 ఫిర్యాదులు

గుంటూరు(కార్పొరేషన్), జూలై 8 : గుంటూరు నగరపాల సంస్థలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 76 ఫిర్యాదులు అందాయని అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 28, ఇంజినీరింగ్ విభాగం 24, రెవెన్యూ విభాగం 11, ప్రజారోగ్య విభాగం 8, అకౌంట్స్ విభాగం3, పరిపాలన విభాగానికి సంబంధించి 2 ఫిర్యాదులు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదికగా ప్రజాదర్బార్


ప్రజాదర్బార్‌కు బారులు తీరిన ప్రజలు

● 13వ రోజు ప్రజాదర్బార్‌కు విన్నపాల వెల్లువ

తాడేపల్లి, జూలై 8: ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వం కృషి చేస్తోంది.. గత ఐదేళ్ల ఎలాంటి భరోసా లభించక సామాన్యులు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందిపడ్డారు. అలాంటి వారికి విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ భరోసా ఇస్తోంది. మంగళగిరితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఉండవల్లి నివాసంలో యువనేతను నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవిస్తున్నారు. సోమవారం పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తి స్వీకరించిన యువనేత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

న్యాయం కోసం యువనేతను కలిసిన రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబం

రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ అయిన తన భర్తను ఆస్తికోసం వారి అన్నదమ్ములు హత్యచేశారని, తగిన న్యాయం చేయాలని పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఇంటి పుష్పావతి, ఆమె కుమారుడు సురేష్, మంత్రి లోకేశ్‌ను కలిసి కన్నీటి పర్యంతమయ్యారు. 2013లో ఇంటి రామలింగం హెడ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగవిరమణ చేశారు. అప్పటి నుండి స్వగ్రామంలోనే నివసిస్తున్నారు. రామలింగానికి రెండు ఎకరాల పొలం ఉండగా గత ప్రభుత్వ అండతో ఆయన సోదరులు కబ్జా చేశారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో పథకం ప్రకారం ఆయనను హత్య చేశారు. వారి 11 ఆవులను చంపడంతోపాటు కొబ్బరిచెట్లను నరికివేసి భయభ్రాంతులకు గురిచేశారు. పోలీసులకు ఫిర్యాదుచేయగా ఆనాటి పాలకొల్లు సీఐ, ఎస్ఐ నిందితులతో కుమ్మక్కై కేసును నీరుగార్చారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. కేసును రీఓపెన్ చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. వారి విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి లోకేశ్ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

సొంతింటి కల నెరవేర్చాలి

గత ప్రభుత్వం తొలగించిన రేషన్‌కార్డు, దివ్యాంగ పెన్షన్ పునరుద్ధరించాలని మంగళగిరి నియోజకవర్గం సీతా నగరానికి చెందిన ధనుకొండ గిరిధర్ సాగర్, లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కార్పెంట్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తనకు సొంత ఇల్లు లేదని, ఇల్లు మంజూరుచేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన ఉద్దంటి వీరాంజనేయులు కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమార్తెకు దివ్యాంగ పెన్షన్ మంజూరుచేయాలని చింతలపూడికి చెందిన తిరుమలశెట్టి శివనాగేశ్వరమ్మ విజ్ఞప్తి చేశారు. ఇంజనీరింగ్ చేసిన తనకు ఉద్యోగం కల్పించాలని తాడేపల్లికి చెందిన చైతన్యసాయి కోరారు. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదని వృద్ధాప్య పింఛన్ మంజూరుచేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన వెనిగళ్ల కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వైద్యఖర్చుల కోసం అప్పులపాలయ్యామని ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని మంగళగిరి ఆంజనేయకాలనీకి చెందిన వీ రామలింగసాయి కోరారు. మంగళగిరి 27వ వార్డులోని చర్చి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, బండారు క్రిష్టఫర్ కోరారు. శృంగారపురం మీదుగా రేవేంద్రపాడు నుండి పెదపాలెం వరకు ఉన్న ఆర్‌అండ్‌బీ సీసీ రోడ్డుకు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరారు. గత ప్రభుత్వం డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టుల కోసం నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష తప్పులతడకగా ఉండడంతో తీవ్రంగా నష్టపోయామని తగిన న్యాయం చేయాలని ఉపాధ్యాయులు యువనేతను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలు పరిష్కరిస్తామని లోకేశ్ అర్జీదారులకు భరోసా ఇచ్చారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుండి ప్రజాదర్బార్‌కు అనూహ్య స్పందన లభిస్తోంది.


దివ్యాంగుడి నుంచి వినతిపత్రం స్వీకరిస్తున్న నారా లోకేశ్


ప్రజాదర్బార్‌కు కుటుంబసభ్యులతో వస్తున్న దివ్యాంగులు

కార్మికులకు జీవనోపాధికి భరోసా..

● గురజాల ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల, జూలై 8: రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఉచిత ఇసుక పాలసీ రాష్ట్రంలోని లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికుల జీవనోపాధికి భరోసా ఇచ్చిందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నూతన ఇసుక విధానంతో సామాన్యులకు ఇసుక ధరాభారాన్ని ఎంతో తగ్గించిందన్నారు. నాణ్యమైన ఇసుకను పారదర్శక పంపిణీ విధానం ద్వారా ప్రజలకు అందుబాటులో వుంచాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. జగన్మోహన్‌రెడ్డి హయాంలో ప్రభుత్వం ఇసుక మాఫియాను నడిపిందని, ఒక్క ఇసుక కుంభకోణం ద్వారానే 50 వేల కోట్లకు పైగా ఆ పార్టీ నేతలు కొల్లగొట్టారన్నారు. పేదలు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఖర్చు అయితే అందులో ఇసుక కొనేందుకే 3 లక్షలు ఖర్చు పెట్టాల్సిన దుస్థితి వైసీపీ హయాంలో ఏర్పడిందన్నారు. జిల్లా స్థాయిలో ఇసుక కమిటీలు ఏర్పాటు చేసి కలెక్టరు, జేసీ, ఆర్డీవో, మైనింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఉచిత ఇసుక పాలసీపై నిరంతర విజిలెన్స్ పర్యవేక్షణ వుంటుందని, సుప్రీంకోర్టు, హైకోర్టు, ఎన్జీటీ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు ఇసుకను అందించనున్నట్లు యరపతినేని తెలిపారు.

ఉచిత ఇసుక పాలసీ రాష్ట్ర ప్రగతికి బాట


ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, జూలై 8 : ఉచిత ఇసుక పాలసీతో రాష్ట్ర ప్రగతికి ప్రభుత్వం బాట వేసిందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉచిత ఇసుక పాలసీతో నిర్మాణ రంగం ఊపందుకోనుందన్నారు. అలాగే సొంత ఇల్లు నిర్మించుకోవాలనుకునే సామాన్యులు, మధ్య తరగతి ప్రజల కల నెర వేరనుందని తెలిపారు. అధికారం చేపట్టిన నెల రోజుల్లోనే ఇచ్చిన హామీలలో ఒక్కొక్కటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తూ వస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు మాఫియా ముఠాగా ఏర్పడి ఒక్క ఇసుక ద్వారానే రూ. రూ 50 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడినట్లు ఆరోపించారు. జగన్ బినామీ సంస్థ జేపీ వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం నుంచి రూ.800 కోట్లు మినహాయించారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇసుక పాలసీపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి ఇసుకను అందిస్తుందన్నారు.

ఉచిత ఇసుక పాలసీ.. పేదలకు కానుక

● పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు, జూలై 8: ఉచిత ఇసుక పాలసీ.. పేదలకు ప్రజా ప్రభుత్వం ఇచ్చే కానుక అని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. మంగళవారం గుంటూరులోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఇసుక పేదలకు అందని ద్రాక్ష అని, వైసీపీ ముఠాలోని రియల్టర్లు ఇసుకను కొల్లగొట్టి అప్పటి సీఎం జగన్‌రెడ్డికి కోట్లు కూడబెట్టారన్నారు. నాణ్యమైన ఇసుకను అవసరమైన వారందరికీ, ముఖ్యంగా పేదలకు అందుబాటులో ఉంచాలన్నదే కూటమి ప్రభుత్వ విధానమన్నారు. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే జీవో 43తో సీఎం చంద్రబాబు నూతన ఇసుక పాలసీని అమలు చేయటం ఎంతో గొప్పవిషయమన్నారు.

హామీ మేరకు ఉచిత ఇసుక విధానం అమలు

టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్



నరసరావుపేట టౌన్, జూలై 8: ఎన్నికల హామీలో భాగంగా చంద్రబాబునాయుడు ఇచ్చినమాట ప్రకారం నేటి నుంచి ఉచిత ఇసుక విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం తన అనుయాయులకు లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా ఇసుక విధానాన్ని జేపీ కంపెనీస్‌కి కట్టబెట్టిందని, ప్రభుత్వానికి చెల్లించాల్సిన రెవెన్యూ కూడా చెల్లించకుండా మొత్తం దోచేశారన్నారు. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణరంగం కుదేలై ఆ రంగాన్ని నమ్ముకున్న అనేక రకాల కార్మికులు పస్తుండే పరిస్థితి తెచ్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక రంగాలలో పనిచేస్తున్న కార్మికుల జీవనోపాధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వానికి రావలసిన రెవెన్యూ కూడా వదులుకొని ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ విధానం ద్వారా నిర్మాణరంగం పరిగెత్తడమే కాకుండా ఈ రంగంపై ఆధారపడిన అనేక రకాల కార్మికులకు జీవనోపాధి కల్పించినట్లు అవుతుందన్నారు. గత ఐదేళ్ల కాలంలో మధ్యతరగతి వారు ఇసుక ధరలు భరించలేక కనీసం గృహనిర్మాణం కూడా చేసుకోలేకపోయారని, నేడు వారందరూ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. సీనరేజీ లేకుండా లోడింగ్, రవాణా చార్జీలతో ఇసుకను పొందే అవకాశాన్ని కుల, మత, వర్గ భేదం లేకుండా అన్నిరంగాల వారికి అవకాశాన్ని కల్పించారని అన్నారు. ఒక దార్శనికుడికి అధికారం వస్తే ఎలా ఉంటుందో మొన్న పెన్షన్ల పెంపుగాని, నేడు ఉచిత ఇసుక విధానంగాని రుజువు చేస్తుందని అన్నారు.

విద్యావ్యవస్థలోని సమస్యలను పరిష్కరించాలి

ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు మంజుల


సమావేశంలో మాట్లాడుతున్న మంజుల

శావల్యాపురం, జూలై 8: విద్యావ్యవస్థలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల అన్నారు. సభ్యత్వనమోదు ప్రక్రియలో భాగంగా మండలంలోని పొట్లూరు, శావల్యాపురం జడ్పీపాఠశాలలను ఏపీటీఎఫ్ నాయకులతో కలసి సోమవారం ఆమె సందర్శించారు. ఉపాధ్యాయులను కలసి ఏపీటీఎఫ్‌లో సభ్యత్వాన్ని తీసుకోవాలని కోరుతూ సభ్యత్వ నమోదుపత్రాలు అందజేశారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యావ్యవస్థలో ఏళ్ళ తరబడి పరిష్కారం కాని అనేక సమస్యలున్నాయని, ఎన్నికల హామీగా సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం 117 జీవోను రద్దుచేసి ప్రాథమిక పాఠశాలలకు పునర్వైభవాన్ని తేవాలని, డీఎస్సీ నిర్వహణకు సమయమున్నందున విద్యార్థులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యాశాఖలో ప్రతినెలా ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు ఇవ్వవచ్చని జీవో ఉన్నప్పటికీ ఏడాదిగా ప్రమోషన్‌లు ఇవ్వకుండా నిలిపివేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జడ్పీపాఠశాలల్లో ప్రభుత్వం జూనియర్ కళాశాలలను ఏర్పాటుచేసిందని, కానీ ఉపాధ్యాయుల కొరత ఉండడంతో విద్యాబోధన కష్టతరంగా మారిందన్నారు. సీబీఎస్‌సీ బోర్డు రాష్ట్రవ్యాప్తంగా కొన్ని పాఠశాలల్లో మాత్రమే సీబీఎస్‌సీ విధానాన్ని అమలు చేస్తుందని, మిగిలిన పాఠశాలలలోని పదవ తరగతి విద్యార్థులు ఈఏడాది ఏ విధానంలో పరీక్షలు రాయాలో అర్థంకాక ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో గందరగోళ పరిస్థితి నెలకొందన్నారు. సీబీఎస్‌సీపై ప్రభుత్వం నిర్దిష్టమైన నిర్ణయాన్ని వెల్లడించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంతో పాటు తెలుగు మీడియాన్ని కూడా కొనసాగించాలని అనేక సందర్భాలలో తాము ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళామని, తెలుగు రాష్ట్రాలలోని విద్యార్థులకు తెలుగు మీడియంలో చదువుకొనే స్వేచ్ఛను ప్రభుత్వం కల్పించాలన్నారు. నాడు-నేడు ద్వారా పాఠశాలల మరమ్మతుల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా చాలా పాఠశాలలను పడగొట్టి ఉన్నారని, విద్యార్థులు చెట్ల కింద కూర్చొని విద్యను అభ్యసిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి దానిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ పల్నాడుజిల్లా ఉపాధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కేఎస్‌కే షరీఫా, మండలాధ్యక్షులు గురుబాబు, మహమ్మద్, గోపీ, ఖాన్, సైదా, బీవీ నాగేశ్వరరావు, మాలతి తదితరులు పాల్గొన్నారు.

పిన్నెల్లి బెయిల్ పిటిషన్ 10కి వాయిదా

గుంటూరు, జూలై 8: మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బెయిల్ పిటిషన్ ఈనెల 10కి వాయిదా వేశారు. కాగా ఈ కేసులో ప్రభుత్వం స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా హైకోర్టు న్యాయవాది అశ్వినీకుమార్‌ను నియమించింది. అయితే గురజాల కోర్టుకు జడ్జి లేకపోవడంతో ఆ కోర్టుకు గుంటూరు నాలుగవ జిల్లా సెషన్స్ జడ్జి కం ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జి శరత్‌కుమార్‌ను ఇన్‌ఛార్జిగా నియమించారు. ఈ క్రమంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బెయిల్ పిటిషన్ విచారణకు వచ్చింది. అయితే విచారణ సందర్భంగా ప్రభుత్వం నియమించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అశ్వినీకుమార్ అందుబాటులోకి రాలేదు. ఈ కేసులో స్పెషల్ పీపీ అశ్వినీకుమార్ రెండు వాయిదాలకు గైర్హాజరవడం పట్ల జడ్జి అసంతృప్తి వ్యక్తం చేశారు. కాగా సోమవారం పిన్నెల్లి బెయిల్ పిటిషన్‌పై తమ వాదనలు వినిపించేందుకు డిఫెన్స్ న్యాయవాదులు సిద్ధమయ్యారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పీపీ అందుబాటులో లేకపోవడంతో కేసును ఈ నెల 10కి వాయిదా వేశారు. అత్యంత కీలకమైన ఈ కేసులో బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరగాల్సిన సమయంలో అశ్వినీకుమార్ గైర్హాజరు కావడం న్యాయవాద వర్గాల్లో చర్చనీయాంశమైంది.

పోలింగ్ బూత్‌లో హత్యాయత్నంపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు

● 14మంది నిందితుల జాబితా ఐజీకి అందించిన సుధాకర్


గుంటూరు, జూలై 8: ఇటీవలి సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా తెనాలిలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చేయిచేసుకోగా తిరిగి బాధితుడు కూడా చేయిచేసుకున్న ఘటనలో ఆయనపై జరిగిన దాడికి సంబంధించిన కేసులో ఇంతవరకు చర్యలు తీసుకోలేదని తెనాలి ఐతానగర్‌కు చెందిన బాధితుడు గొట్టుముక్కల సుధాకర్ సోమవారం ఐజీ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. పోలింగ్ రోజున క్యూలో ఉన్న ఓటర్ సుధాకర్‌పై అప్పటి ఎమ్మెల్యే శివకుమార్ చేయిచేసుకోగా సుధాకర్ కూడా తిరిగి చేయిచేసుకున్న ఘటన సంచలనం సృష్టించింది. ఈ సందర్భంగా సుధాకర్‌పై ఎమ్మెల్యే అనుచరులు, బంధువులు పెద్ద ఎత్తున విచక్షణారహితంగా దాడిచేసి కొట్టారు. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు తెనాలి-2 టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఆ కేసులో ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీంతో సోమవారం బాధితుడు సుధాకర్ ఐజీ కార్యాలయాన్ని ఆశ్రయించారు. తనపై హత్యాయత్నం చేశారని, ఈ సందర్భంగా నమోదైన కేసులో హత్యాయత్నం సెక్షన్ 307ను చేర్చాలని కోరారు. తాను గుర్తించిన 14మంది నిందితుల వివరాలను ఐజీకి అందించినట్లు తెలిపారు. వారితో పాటు మిగిలిన వారిని కూడా గుర్తించి వారందరిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తనపై దాడి చేసిన వారిలో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, ఆయన కుమారులు సత్యనారాయణ, అఖిల్ గణేష్, మేనల్లుడు నల్లూరి హర్షవర్ధన్, అన్నాబత్తుని శ్రీధర్‌తో పాటు గుడ్డేటి సురేంద్ర, మేకల సాగర్, కొడాలి శ్రీనివాసరావు, కొమ్ము రాజేష్, వేజెండ్ల శ్రీకాంత్, అక్కిదాసు కిరణ్ కుమార్, ఖాజు, షేక్ జానీ, తెనాలి పున్నయ్య తదితరుల పేర్లను ఐజీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి ఆ కేసులో హత్యాయత్నం సెక్షన్ చేర్చడంతోపాటు తను అందించిన 14 మందితో పాటు మిగిలిన నిందితులను కూడా అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని సుధాకర్ కోరారు.

విజ్ఞాన్స్ వర్సిటీలో ప్రారంభమైన టీసీఎస్ ఎన్‌క్యూటీ ఇంటర్వ్యూలు


ఇంటర్వ్యూలకు హాజరైన విద్యార్థులు

గుంటూరు(విద్య), జూలై 8: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న టీసీఎస్ ఎన్‌క్యూటీ (నేషనల్ క్వాలిఫైడ్ టెస్ట్) ఇంటర్వ్యూలను సోమవారం టీసీఎస్ ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో టీసీఎస్ ప్రతినిధులు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో బీటెక్ పూర్తిచేసి ఎన్‌క్యూటీ ద్వారా ఎంపిక చేయబడిన విద్యార్థులకు విజ్ఞాన్స్ వర్సిటీలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మెగా డ్రైవ్‌కు ఉమ్మడి గుంటూరు, కృష్ణా, వైజాగ్ ప్రాంతాల్లోని అన్ని ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన 3000మంది విద్యార్థులు హాజరవుతారని పేర్కొన్నారు. ఇంటర్వ్యూలో సత్తాచాటిన విద్యార్థులకు టీసీఎస్ నింజా రూ.3.39లక్షలు, టీసీఎస్ డిజిటల్ రూ.7లక్షలు, టీసీఎస్ ప్రైమ్ రూ.9లక్షల వార్షిక వేతనం చెల్లిస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో టీసీఎస్ కంపెనీ ప్రతినిధులు, విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ నాగభూషణ్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయి ఒలంపియాడ్‌లో భాష్యం విద్యార్థి ప్రతిభ


విద్యార్థిని అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ

గుంటూరు(విద్య), జూలై 8: భాష్యం విద్యార్థులు చదువులోనే కాకుండా అంతర్జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో సైతం తమ సత్తా చాటుతున్నారని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక మెయిన్ క్యాంపస్‌లో అంతర్జాతీయ స్థాయి ఒలంపియాడ్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన భాష్యం విద్యార్థి తేజేష్ కాకర్లను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరంలో నిర్వహించిన ఎస్ఎఫ్ నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలో భాష్యం విద్యార్థి తేజేష్ ఉత్తమ ప్రతిభ కనబరిచాడని, ఇటీవల విడుదలైన ఫలితాల్లో అంతర్జాతీయ స్థాయిలో 146వ ర్యాంకును, జోనల్ లెవల్లో 2వ స్థానాన్ని పొంది వెండిపతకాన్ని, నగదు బహుమతిని గెలుచుకున్నాడని ఆయన చెప్పారు.. కార్యక్రమంలో భాష్యం మెయిన్ క్యాంపస్ ప్రిన్సిపాల్ కృష్ణకిషోర్, లిటిల్ ఛాంప్స్ ప్రిన్సిపాల్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కస్టడీకి దాసరి వీరయ్య

మంగళగిరి, జూలై 8: దుగ్గిరాల మండలం తుమ్మపూడి గ్రామంలో ఇటీవల జరిగిన యువకుడి హత్య కేసుకు సంబంధించి నిందితుడు దాసరి వీరయ్య తెనాలి కోర్టులో లొంగిపోయాడు. హత్య కేసు విచారణలో భాగంగా వీరయ్యను కస్టడీకి అనుమతించాలని పోలీసులు న్యాయస్థానాన్ని కోరారు. కోర్టు అనుమతితో వీరయ్యను రెండు రోజులపాటు పోలీసు కస్టడీకి తీసుకున్నారు. మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ముఖ్య అనుచరుడైన దాసరి వీరయ్యపై పలు ఆరోపణలు వున్నాయి. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై జరిగిన దాడి ఘటనలో వీరయ్య కూడా కీలక సూత్రధారిగా వున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌కు ముందు మంగళగిరిలో సంచలనం రేకెత్తించిన అక్రమ మద్యం నిల్వల కేసులో కూడా వీరయ్య పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

రోడ్డు ప్రమాదంలో పర్యాటక శాఖ ఉద్యోగి మృతి


రామారావు (ఫైల్)

మాచర్ల రూరల్, జూలై 8: రోడ్డు ప్రమాదంలో పర్యాటకశాఖ ఉద్యోగి మృతిచెందిన సంఘటన మండలంలోని ఏకోనాంపేట వద్ద ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. విజయపురి సౌత్‌కు చెందిన కొదమగుండ్ల రామారావు (45) పర్యాటక కేంద్రమైన ఎత్తిపోతలలో కుక్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఎత్తిపోతలలో రాత్రి డ్యూటీ ముగించుకొని సాగర్‌లోని తన ఇంటికి బైకుపై వెళ్తుండగా మార్గ మధ్యంలోని ఏకోనాంపేట వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం అతి వేగంతో ఢీకొట్టింది. దీంతో రామారావు తలకు తీవ్ర గాయమైంది. క్షతగాత్రుడిని తెలంగాణ ప్రాంతంలోని హిల్‌కాలనీ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. మృతుని భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు విజయపురిసౌత్ ఎస్ఐ పట్టాభి రామయ్య తెలిపారు.

తమ్ముడి అరాచకాలు భరించలేక

హతమార్చిన అన్న, బాబాయి


నర్రా భార్గవ్ మృతదేహం

అమరావతి, జూలై 8: వరుసకు తమ్ముడైన యువకుడు చేస్తున్న అరాచకాలు భరించలేక అన్న, బాబాయి కలసి హతమార్చిన సంఘటన మండల పరిధిలోని ధరణికోట గ్రామంలో ఆదివారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ధరణికోట గ్రామానికి చెందిన నర్రా ఉమామహేశ్వరరావు మనవడు అయిన నర్రా భార్గవ్(30) తల్లి చిన్నతనంలో చనిపోగా భార్గవ్‌ను పెద్దమ్మ వరుసైన చిట్టెమ్మ పెంచింది. భార్గవ్ చెడు అలవాట్లకు లోనై చిట్టెమ్మను బెదిరించి సంవత్సరం క్రితం అర ఎకరం భూమి తన పేర రాయించుకున్నాడు. భార్గవ్‌కు భార్య కుమారుడు ఉన్నారు. దురలవాట్లకు బానిసైన భార్గవ్ తనను పెంచిన చిట్టెమ్మను చంపుతానని బెదిరించడం, కొట్టడం చేస్తున్నాడు. అది గమనించిన చిట్టెమ్మ కుమారుడు నూతలపాటి శ్రీనివాసరావు, భార్గవ్‌ను మందలించగా అతనిని కూడా చంపుతానని బెదిరించాడు. దీంతో శ్రీనివాసరావు వరుసకు బాబాయి అయిన నంబూరు శ్రీనివాసరావు సహకారంతో ఇద్దరు కలసి భార్గవ్‌ను అమరావతిలోని బాపూజీ కాలనీలో ఉన్న ఇంటికి తీసుకెళ్లి హతమార్చారు. తరువాత భార్గవ్ మృతదేహాన్ని ఆరుడొంకల బావి సమీపంలోని బైపాస్ రోడ్ సమీపంలో పడవేసి మరలా అక్కడనుండి ధరణికోటలోని భార్గవ్ ఇంటికి తీసుకెళ్లి తాత ఉమామహేశ్వరరావుకు అప్పగించారు. యాక్సిడెంట్‌లో భార్గవ్ గాయపడ్డాడని తెలుసుకుని అక్కడ నుండి ఇంటికి తీసుకు వచ్చామని చెప్పారు. ఉమామహేశ్వరరావు భార్గవ్ మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో ఉమామహేశ్వరరావు తన మనవడిని ఇద్దరు ఇంటి వద్ద నుండి తీసుకెళ్లి హతమార్చారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌హెచ్‌ఓ ఏవీ బ్రహ్మం ఉమామహేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నిందితులు పరారీలో ఉన్నారు.

ఏపీ పీసెట్ ఫలితాలు విడుదల

పెదకాకాని, జూలై 8: ఆంధ్రప్రదేశ్‌లో వ్యాయామ విద్య కోర్సులైన బీపీఈడీ, యూజీడీపీఈడీ కోర్సుల ప్రవేశాలకు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2024 ఫలితాలను సోమవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ తాత్కాలిక రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంధ్య కోల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ పి. జాన్సన్ మాట్లాడుతూ జూన్ 24నుంచి 27వరకు విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో నిర్వహించిన పీసెట్ పరీక్షల ఫలితాలు విడుదల చేశామని పేర్కొన్నారు. ఈ పరీక్షకు 1641మంది దరఖాస్తు చేసుకోగా, 1124మంది హాజరయ్యారని, వారిలో 784మంది పురుషులు, 340 మంది మహిళా అభ్యర్థులు పరీక్షలకు వచ్చినట్లు పేర్కొన్నారు. వారిలో 1064 మంది 95.11% అర్హత సాధించినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ఏపీ పీసెట్ వెబ్సైట్ నుంచి ర్యాంక్ కార్డులను డౌన్లోడ్ చేసుకోవచ్చని సూచించారు. ఉన్నత విద్యా మండలి ఆదేశానుసారం త్వరలో ప్రవేశాల వివరాలు వెల్లడిస్తామని ప్రొఫెసర్ జాన్సన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ పీసెట్ కన్వీనర్ డాక్టర్ డి.సూర్యనారాయణ, వ్యాయామ విద్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

20న రోప్ స్కిప్పింగ్ ఉమ్మడి జిల్లా జట్ల ఎంపిక పోటీలు

గుంటూరు(తూర్పు), జూలై 8: స్థానిక గోరంట్ల, అమరావతి రోడ్డు, నెక్స్ జెన్ ఇంటర్నేషనల్ స్కూలు క్రీడా మైదానంలో ఈనెల 20న జిల్లా రోప్ స్కిప్పింగ్ ఉమ్మడి జిల్లా జట్ల కొరకు ఎంపికలు నిర్వహిస్తున్నట్టు రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పి తిరుపతి రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్- 8, 10, 12, 14, 17, 19 విభాగాల్లో బాలబాలికలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎంపికైన జట్టును ఆగస్టులో జరిగే రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు పంపనున్నట్టు తెలిపారు. ఇతర వివరాలకు 63048 81562, 82475 65411 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.55 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	121, 129,140
చికెన్ విత్ స్కిన్	228.00
చికెన్ స్కిన్ లెస్	238.00

26,159 టిక్కీల మిర్చి అమ్మకం

గుంటూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు సోమవారం 29,187 టిక్కీల మిర్చి విక్రయానికి రాగా అందులో 26,159 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డులో 14,317 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	9000	16500
నెంబరు.5	11000	14200
273	11000	12000
341	9000	16500
4884	12000	12000
సూపర్ 10	13500	13500
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	7500	19000
బ్యాడిగి	9000	18000
దేవనూరుడీలక్స్	10000	13500
తెల్లకాయలు	5000	13000

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఏసీ కామన్ వెరైటీ		
334	8500	13500
నెంబరు. 5	9000	10000
273	13000	13000
341	8500	16500
4884	13500	16000
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	9500	18000
బ్యాడిగి	9000	13000
దేవనూరుడీలక్స్	12000	12000
తెల్లకాయలు	5000	12000

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ



అధికారులతో సమీక్ష జరుపుతున్న ఎమ్మెల్యే నసీర్

సంక్షేమ పథకాలను సక్రమంగా అందించండి

● తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

గుంటూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): పేదలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా అధికారుల చర్యలు తీసుకోవాలని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో సాంఘిక, బీసీ, గిరిజన సంక్షేమ, ఎస్టీ, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ జిల్లా అధికారులతో సోమవారం ఆయన సమీక్షా నిర్వహించారు. ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ స్కూల్ బిల్డింగును మాజీ ఎమ్మెల్యే ముస్తఫా గాలికి వదిలేసాడని, ఆరు నెలల్లో పూర్తిచేసి అందించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి మధుసూదన్‌రావు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శిరీష, బీసీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీబాయి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ప్రేమకుమారి, రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్ పద్మజా పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

పారిశుధ్య కార్మికులకు అండగా ఉంటా

● పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులకు అన్ని విధాలా అండగా ఉంటానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి హామీఇచ్చారు. పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆమెను పలువురు పారిశుధ్య కార్మికులు కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్ట లేమని, వారు లేనిదే ప్రజారోగ్యం లేదన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో కార్మికుల సమస్యలు అన్ని పరిష్కారం అవుతాయని ఆమె భరోసానిచ్చారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరిస్తా ..

దివ్యాంగ పింఛనుదారులను గత ప్రభుత్వం అన్యాయంగా తొలగించడం హేయమయిన చర్య అని గళ్లా మాధవి విమర్శించారు. నియోజకవర్గంలోని క్యాంపు కార్యలయంలో సోమవారం ఆమె ప్రజాసమస్యలు, వినతి పత్రాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాసమస్యలతో పాటు పెన్షన్ల తొలగింపు వినతిపత్రాలు అధికంగా వచ్చాయని తెలిపారు. బాధితుల వినతులు పరిశీలించి, అర్హులైనవారికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు.

టైపురైటింగ్, షార్ట్‌హ్యాండ్ ఇనిస్టిట్యూట్స్ అసోసియేషన్ నేతల వినతి

తమ సమస్యలు పరిష్కరించాలని టైపురైటింగ్ అండ్ షార్ట్‌హ్యాండ్ ఇనిస్టిట్యూట్స్ అసోసియేషన్ నేతలు ఎమ్మెల్యే గళ్లా మాధవికి సోమవారం వినతి పత్రం అందజేశారు. సమావేశంలో ప్రధానకార్యదర్శి మూర్తి, జోనల్ కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఓంకార్స్ రాము, స్వర్ణప్రతాప్, సాయిప్రియ జగదీశ్ వల్లి శరవణ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఇసుక పాలసీ హర్షణీయం

● గృహ నిర్మాణాలు పుంజుకుంటాయని ఆశిస్తున్నాం

● నేషనల్ రియల్‌ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ క్యాపిటల్ జోన్ అధ్యక్షుడు నాగ వంశీ

గుంటూరు(కార్పొరేషన్), జూలై 8 : చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీమేరకు నూతన ఇసుక పాలసీ విధానాన్ని తీసుకురావడం హర్షణీయమని నేషనల్ రియల్‌వేస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ క్యాపిటల్(నరేడ్కో) జోన్ అధ్యక్షులు పెరవలి నాగ వంశీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేసిన ఇసుక పాలసీతో ఐదేళ్లపాటు రియల్ వేస్టేట్ బిల్డర్ అసోసియేషన్ వారితో పాటు, గృహాలు నిర్మాణం చేపట్టే ప్రతి పేదవాడు తీవ్రంగా నష్టపోయారన్నారు. రాష్ట్రంలో నిర్మాణ రంగాలతో పాటు వివిధ వృత్తులవారు, సిమెంటు, ఐరన్ పరిశ్రమల వారు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రస్తుత ఉచిత ఇసుక పాలసీ విధానంతో ప్రతి సామాన్యుడికి ఇసుకను అతి తక్కువ ధరకు అందేలా చేయటం ఎంతో గొప్ప విషయమన్నారు. ఇందుకుగాను ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఆర్గనైజేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రకటన ఇచ్చిన వారిలో నరేడ్కో కార్యదర్శి వి శ్రీనాథ్, వై దుర్గాప్రసాద్, ఎస్ మధుసూదన్‌రెడ్డి, ఎన్.శ్రీనివాసకుమార్, కే.హరి శంకర్ రెడ్డి, గద్దె తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

భువనమ్మను అవమానించిన

వల్లభనేని వంశీని అరెస్ట్ చేయాలి

● గుంటూరులో మీడియాతో మేయర్ మనోహర్ నాయుడు

గుంటూరు (కార్పొరేషన్), జూలై 8 : అసెంబ్లీలో నారా భువనేశ్వరి పట్ల అవమానకరంగా మాట్లాడిన గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తక్షణమే చేయాలని గుంటూరు నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు తెలిపారు. సోమవారం గుంటూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా వల్లభనేని వంశీ చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలాగా ఉన్నాయన్నారు. భువనమ్మ తల్లి పట్ల ఆ విధంగా వ్యాఖ్యానించటం ఎంతో బాధాకరమైన విషయమని ఆయన తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైన రోజు జూన్ 4న మధ్యాహ్నం మూడు గంటలకు ఆంధ్ర పోలీసులు వంశీని కోదాడ దాటించారని, అక్కడి నుంచి అదే రోజు రాత్రి మూడు గంటలకు హైదరాబాద్ నుంచి అమెరికా వెళ్లిపోయారని తెలిపారు. ఎన్నికల ముందు రెడ్ పుస్తకంలో నోట్ చేసుకున్నాం అన్న లోకేశ్, చంద్రబాబునాయుడులు వంశీ విషయంలో ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వైసీపీకి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీలపై దాడులు చేస్తున్నారని, కేసులు పెడుతున్నారని అన్నారు. కానీ అసెంబ్లీ సాక్షిగా అవమానకరంగా మాట్లాడిన వంశీని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు, లోకేశ్‌లు స్పందించి అమెరికాలో ఉన్న వల్లభనేని వంశీకి రెడ్ కార్నర్, లుక్ అవుట్ నోటీసులు జారీ చేయించాలని, తక్షణమే ఇండియాకు పిలిపించాలని మనోహర్ కోరారు. అసెంబ్లీలో మహిళలపట్ల ఆ విధంగా మాట్లాడటం తోనే వైసీపీలోని కొందరు నాయకులు పట్ల ప్రజలకు వ్యతిరేక భావం కలిగిందన్నారు. ఇప్పటికైనా వంశీని అరెస్ట్ చేస్తేనే మరో మహిళపట్ల ఎవరు ఆ విధంగా మాట్లాడకుండా ఉంటారన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు, జూలై 8: విద్యుత్ లైన్‌ల నిర్వహణలో భాగంగా మంగళవారం ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నాగలక్ష్మీ నగర్, యానాది కాలనీ, గొలుసు కొండలరావునగర్, ముగ్దుం నగర్, దుర్గా నగర్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు గుంటూరు టౌన్-4 డిఈఈ పీహెచ్‌ఖాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉపకార వేతనాలు పంపిణీ

గుంటూరు సిటీ, జూలై 8 : నగరం లోని 25 మంది పేద విద్యార్థులకు ది గుంటూరు ఐరన్, హార్డ్వేర్, పెయింట్స్ మర్చంట్స్ అసోసియేషన్ తరపున ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. బ్రాడీపేట లోని అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు. అనంతరం అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కొప్పు రావూరి నాగార్జున ప్రసాదు, అధ్యక్షుడిగా కొమ్మినేని సీతారామయ్య, ఉపాధ్యక్షుడుగా తాడికొండ శ్రీనివాసరావు, కార్యదర్శిగా కోట దుర్గారావు, సహాయ కార్యదర్శులను కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

పని ప్రదేశాల్లో మహిళలకు భద్రత కల్పించాలి

● కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

● మహిళలపై లైంగిక హింస, వేధింపుల నివారణపై అవగాహన



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు సిటీ, జూలై 8 : పని ప్రదేశాల్లో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలపై లైంగికహింస, వేధింపులు (నివారణ, నిషేధం)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి స్థానిక ఫిర్యాదుల కమిటీ, ఆంతరంగిక ఫిర్యాదుల కమిటీల ఉద్దేశ్యం కమిటీ సభ్యుల నియామకము, పని ప్రదేశం అంటే ఏమిటి, అంతరంగిక ఫిర్యాదుల కమిటీ ఎంక్వయిరీ విధివిధానాలు, కమిటీ కాల పరిమితి, ఏదైనా ఫిర్యాదు నమోదైతే ఎంక్వయిరీ, విధించు శిక్షలు, బాధితులకు ఎటువంటి సహాయ సహకారాలు లభిస్తాయి వంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. స్థానిక ఫిర్యాదుల కమిటీ, అంతర్గత ఫిర్యాదుల కమిటీ గూరించి ప్రతి అధికారి అవగాహన కలిగి ఉండాలని, తమ కార్యాలయాల్లో మహిళలకు సురక్షిత పని వాతావరణం కలిగించేటట్లుగా వ్యవహరించాలని ఆదేశించారు.

జిల్లాలో మహిళల పని ప్రదేశాలలో అంతరంగీక ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ నాగలక్ష్మి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ శిక్షణా, అవగాహన కార్యక్రమంలో లీగల్ కౌన్సిలర్ విజయలక్ష్మి పీపీటీ చట్టంలోని అన్ని అంశాలను కూలంకుషంగా వివరించారు.

కార్యక్రమంలో మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారి ఉమాదేవి, జడ్పీ డిప్యూటీ సీఈవో మోహన్ రావు, డీఆర్డీఏ, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్, వేణుగోపాల్, డీఎం హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మీ, పంచాయతీరాజ్ ఎస్ఈ గుర్రం బ్రహ్మయ్య, సీపీవో శేషశ్రీ, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూధన్, డీఈవో శైలజ, జిల్లా ఉపాధి అధికారి రఘు, జీజీహెచ్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ జేడీ నున్న వెంకటేశ్వర్లు, ఎల్డీఎం మహీపాల్‌రెడ్డి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాల పేర మోసం

● గ్రీవెన్స్‌లో ఎస్పీని ఆశ్రయించిన బాధితులు

గుంటూరు, జూలై 8 : ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని తమనుంచి డబ్బులు తీసుకొని మోసం చేశాడంటూ పాతగుంటూరుకు చెందిన బాధితులు సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు.. పాత గుంటూరుకు చెందిన తాడికొండ వైష్ణవి అనే యువతికి దేవరపల్లి రత్నం అనే వ్యక్తి ద్వారా స్తంభాలగరువుకు చెందిన ఐలా సాంబశివ పరిచయమయ్యాడు. కలెక్టరేట్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఆమె నుంచి రూ. 2.5 లక్షలు తీసుకున్నాడు. అలాగే పాత గుంటూరు చెందిన దండే కాశీకృష్ణ అనే యువకుడికి బ్యాక్‌లాగ్ పోస్ట్ ఇప్పిస్తానని చెప్పి రూ. 3.5 లక్షలు తీసుకున్నాడు. డబ్బులు తీసుకొని సుమారు మూడేళ్లు గడుస్తున్నా ఇంతవరకు ఉద్యోగం రాక పోగా తమ డబ్బు తమకు తిరిగి ఇవ్వాలని అడుగుతుంటే ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడని బాధితులు ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

క్యాటరింగ్ కాంట్రాక్టు పేరుతో ఘరానా మోసం

వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో క్యాటరింగ్ కాంట్రాక్ట్ ఇస్తానని ఓ సైబర్ నేరగాడు వరుస మోసాలకు పాల్పడుతున్నాడు. దీంతో నగరంలోని కొత్తపేట గణేష్‌రావు వీధికి చెందిన బీ.హరిబాబు అనే క్యాటరింగ్ నిర్వాహకుడు సోమవారం ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించాడు. ఈనెల 3న వెలగపూడి సచివాలయం నుంచి అని చెప్పి ఓ వ్యక్తి తనకు ఫోన్‌చేసి సచివాలయంలో ఎమ్మెల్యే, ఎంపీలకు భోజన, ఫలహారాలు అందించే కాంట్రాక్టు ఉందని చెప్పాడన్నారు. ఇందుకు గాను వెండర్ కోడ్ తీసుకోవాలని చెప్పాడన్నారు. వెండర్ కోడ్ లేకుండా ఆహార పదార్థాలులోనికి అనుమతించరన్నారు. కోడ్ కావాలంటే రూ.25 వేలు డిపాజిట్ చేయాలని చెప్పాడన్నారు. తన పేరు కే.మనోహర్ అని, ముఖ్యమంత్రి కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పనిచేస్తున్నట్టు చెప్పాడన్నారు. మరో వ్యక్తి తన పేరు సంపత్ రెడ్డి అని తాను ఏపీ స్టేట్ వెండర్‌నని చెప్పాడన్నారు. ఈ నెల 3న ముందుగా రూ.25 వేలు డిడి తీయాలని చెప్పారన్నారు. దీంతో తాను బ్యాంకుకు వెళ్ళగా డీడీ తీస్తే సమయం సరిపోదని తాను చెప్పిన అకౌంట్‌కు రూ.25 వేలు పంపమని చెప్పడంతో ఆయన చెప్పిన ఇమ్మంది ప్రసాద్ అనే వ్యక్తి ఎకౌంటుకు నగదు పంపానన్నారు. ఆ తర్వాత తనను సచివాలయంకు రమ్మని చెప్పగా తాను వెళ్ళగా ఆయన కనిపించలేదన్నారు. తీరా విచారిస్తే తాము మోసపోయినట్లు అర్థమైందన్నారు. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి, సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఈ ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు హరిబాబు కోరారు.

తప్పుడు రిజిస్ట్రేషన్..

సికింద్రాబాద్‌లో ఉంటున్న జంపని నాగరాజు కుమారికి గోరంట్లలో 222 చదరపు గజాల ఖాళీ స్థలం ఉంది. ఆ స్థలాన్ని నాగరాజ కుమారికి ఆమె సోదరుడు శ్రీనివాస శర్మ 2008 డిసెంబర్ 26న గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా స్థల యజమానులు ఇక్కడ అందుబాటులో లేకపోవడంతో ల్యాండ్ మాఫియా ముఠా కన్ను ఆస్థలంపై పడింది. ఆస్థలం ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయాయని నల్లపాడు పోలీస్ స్టేషన్ నుంచి సీఐ రాంబాబు పోలీస్ సర్టిఫికెట్ తీసుకున్నారు. అనంతరం నాగరాజుకుమారి స్థానంలో మరో మహిళను తీసుకెళ్లి నకిలీ ఆధార్ కార్డు సృష్టించి విజయవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామానికి చెందిన సోమిశెట్టి లీలా సుబ్రహ్మణ్యం పేరుతో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించి తన భూమిని కాజేయాలని చూస్తున్నారని బాధితురాలు వాపోయింది. ఈమోసంలో ఆటు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, ల్యాండ్ మాఫియా కుమ్మక్కైనట్లు ఆమె ఫిర్యాదు చేశారు.

బీజేపీ బలోపేతానికి కృషి

● డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్

గుంటూరు(తూర్పు), జూలై 8: రాజమండ్రిలో సోమవారం ప్రారంభమైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి గుంటూరు తూర్పు కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ హాజరయ్యారు. ఆయనతో పాటు డాక్టర్ శనక్కాయల అరుణ, అసెంబ్లీ పరిధిలోని పలు మండలాల అధ్యక్షులు దుర్గా ప్రసాదు, బత్తిన రామకృష్ణ, శ్రీను, రమణ, శ్రీనివాస్ పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరీ అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశాల్లో గుంటూరులో బీజేపీ బలోపేతానికై రూపొందించిన కార్యాచరణపై ఆమెతో డాక్టర్ ఉమాశంకర్ చర్చించారు. నగరంలో బీజేపీ సభ్యత్వాన్ని ముమ్మరంగా పెంచుతామని, పార్టీ సిద్ధాంతాలను, కార్యాచరణను శ్రేణులకు వివరించి కార్యక్రమాలు చేపడతామని డాక్టర్ ఉమాశంకర్ తెలిపారు.

విద్యాశాఖ వెబ్‌సైట్‌లో

ఎన్ఎంఎంఎస్ మెరిట్‌కార్డులు

గుంటూరు(విద్య), జూలై 8: రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన జాతీయ ఉపకారవేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్)లో ఎంపిక అయిన విద్యార్థుల మెరిట్‌కార్డ్‌లు విద్యాశాఖ వెబ్‌సైట్ www.bse.ap.gov.inలో అందుబాటులో ఉన్నట్లు జిల్లా విద్యాశాకాధికారి పీ. శైలజ సోమవారం ఒక ప్రకనలో పేర్కొన్నారు. ఎంపిక అయిన విద్యార్థులు వెంటనే www.scholarships.gov.in అనే వెబ్‌సైట్‌కు వారి పేరు, పుట్టిన తేదీ, తండ్రి లేదా తల్లి పేరు మొదలగు వివరాలు, వారి ఆధార్ కార్డ్ పైన ఉన్న విధంగానే (ఒక్క అక్షరం కూడా తేడా లేకుండా) సరి చూసుకోవాలని పంపాలని సూచించారు. ఈసంవత్సరం ఆగస్టు 31 లోపు దరఖాస్తు సమర్పించి, సంబంధిత పాఠశాల నోడల్ ఆఫీసర్, జిల్లా నోడల్ ఆఫీసర్ లాగిన్‌ల ద్వారా అప్రూవల్ చేయించుకోవాలని తెలిపారు. ఇతర వివరాల కోసం సంబంధిత పాఠశాల హెచ్ఎంను సంప్రదించాలని డీఈవో సూచించారు.



కొరిటెపాడు వాకింగ్ ట్రాక్‌లో పైపు లైను లీకుతో తాగునీరు వృథాగా పోవడమే కాకుండా, వాకర్స్‌కూ అసౌకర్యం ఏర్పడుతున్నట్లు సోమవారం ఆంధ్రజ్యోతిలో వెలువడిన కథనానికి గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది స్పందించారు. వెంటనే పైప్ లైన్‌కు మరమ్మతులు నిర్వహించారు. తాగు నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకున్నారు.

- గుంటూరు(కార్పొరేషన్).

వైఎస్సార్‌కు వైసీపీ నేతల ఘన నివాళులు

గుంటూరు, జూలై 8: మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్య క్రమాలను వైసీపీ, కాంగ్రెస్ నేతలు సోమవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా రాజీవ్‌గాంధీభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి గారా ఉషారాణి, ఉడా మాజీ ఛైర్మన్ వణుకూరి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నేతలు కొరివి వినయ్‌కుమార్, అంబటి రత్తయ్య, పలువురు వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

బృందావన్ గార్డెన్స్‌లోని వైసీపీ జిల్లా కార్యా లయంలో మేయర్ కావటి మనోహర్ నాయుడు, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, మాజీ మంత్రి విడదల రజనీ, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, సీతారామాంజనేయులు, డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు, అంగడి శ్రీనివాసరావు పలువురు వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. సంగడిగుంట లాంచెస్టర్ రోడ్డు సెంటర్‌లో నున్న వైఎస్ఆర్ విగ్రహానికి వైసీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త నూరిఫాతిమా, నేతలు మద్దిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి తదితరులు నివాళులర్పించారు. వైసీపీ మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు షేక్ గౌస్ ఆధ్వర్యంలో శ్రీనివాసరావుపేట 60 అడుగుల రోడ్డులో వైఎస్సార్ జయంతి నిర్వహించారు.



నివాళులర్పిస్తున్న నూరిఫాతిమా తదితరులు

కార్పొరేషన్‌లో జీపీఆర్ఎస్‌కు 76 ఫిర్యాదులు

గుంటూరు(కార్పొరేషన్), జూలై 8 : గుంటూరు నగరపాల సంస్థలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 76 ఫిర్యాదులు అందాయని అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 28, ఇంజినీరింగ్ విభాగం 24, రెవెన్యూ విభాగం 11, ప్రజారోగ్య విభాగం 8, అకౌంట్స్ విభాగం3, పరిపాలన విభాగానికి సంబంధించి 2 ఫిర్యాదులు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు



మహిళా మండలి కమిటీ ప్రెసిడెంట్ డాక్టర్ కస్తూరిబాయి, డాక్టర్ ఉమలతో మాట్లాడుతున్న మంత్రి మనోహర్

మహిళా మండలి కమిటీని కలిసిన మంత్రి మనోహర్

● భవనాన్ని ప్రభుత్వానికి అప్పగిస్తామన్న కమిటీ

తెనాలి అర్బన్, జూలై 8 : పట్టణంలోని కొత్తపేట మహిళా మండలి భవనాన్ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం సందర్శించారు. మహిళా మండలి కమిటీ అధ్యక్షురాలు డాక్టర్ ముద్దన కస్తూరిబాయి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ, మాజీ ఎంపీపీ కొడాలి ఆదిలక్ష్మిలతో ఆయన సమావేశమయ్యారు. స్థలాన్ని, భవనంతో పాటు ప్రభుత్వానికి అప్పగిస్తామని ఇందుకు తగిన ఏర్పాట్లకు సహకరించాలని మంత్రిని కోరారు. 1967లో తెనాలికి చెందిన వైద్యురాలు ఝాన్సీవాణి ఈ స్థలాన్ని తన ఆర్థికసాయంతో పాటు దాతలు తోడ్పాటు తీసుకుని కొనుగోలు చేశారు. 514 గజముల స్థలంలో మహిళా మండలి కార్యకలాపాల కోసం భవనం నిర్మించారు. 1968లో కొంత భాగాన్ని బాలల గ్రంథాలయానికి కేటాయించారు. కొన్నేళ్ల పాటు చురుకుగా సాగిన మహిళా సమావేశాలు తరువాత కాలంలో తగ్గిపోయాయి. ప్రస్తుతం గ్రంథాలయం నడుస్తుండగా అది కూడా అంతంత మాత్రంగానే ఆదరణ ఉంది. మహిళా మండలి కమిటీ సభ్యులు పెద్దవారు కావడంతో నిర్వహణ సమస్య కూడా ఎదురు కావడం, ఆక్రమణలకు లోనుకాకుండా చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వానికి ఇచ్చే తలంపు కలిగిందని మంత్రికి వారు వివరించారు. దీంతో ఈ స్థలాన్ని భవనాన్ని ఎలా సద్వినియోగం చేయాలో ఆలోచించి నిర్ణయం తీసుకుందామని ఆయన వారికి తెలిపారు.

మంత్రి మనోహర్‌కు శుభాకాంక్షలు

తెనాలి రూరల్, జూలై 8: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ, లక్ష్మీప్రసాద్ దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ ఇంటి వద్ద మనోహర్‌కు స్వాగతం పలికి దుశాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం: నాదెండ్ల

తెనాలి, మారీసుపేట జూలై 8: పట్టణ పరిసర ప్రాంతాలలో రోటరీ క్లబ్ వారు పేద ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర పౌరసరఫర శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. స్థానిక మారీసుపేటలోని గౌతమ్ గ్రాండ్ హోటల్‌లో సోమవారం రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని రక్త సేకరణ విషయంలో రోటరీ క్లబ్ వారు రక్తదాన శిబిరాలను నిర్వహించాలని సూచించారు. రోటరీ క్లబ్ పీడీజీ అన్నే రత్నప్రభాకర్, ఏజీ మలినేని పెరుమాళ్ళు తదితరులు ప్రసంగించారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఈదర శ్రీనివాసరావు, కార్యదర్శిగా బి మురళీకృష్ణ, ట్రెజరర్‌గా రమేష్‌కుమార్ బన్సాలి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లతో రత్నప్రభాకర్ ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో రోటేరియన్స్ ఈదర వెంకటపూర్ణచంద్, గుత్తా వెంకటత్నం, డాక్టర్ డి రవీంద్రనాథ్, కె ఉపేంద్ర, జీవీ నారాయణ, బత్తుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

పెదకాకాని, జూలై 8: అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు సోమవారం పెదకాకాని పోలీసులు తెలిపారు. జాతీయ రహదారి నుంచి నంబూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి సమీపంలోని ప్రైవేట్ గిడ్డంగుల వద్ద ముళ్ళపొదల్లో సుమారు 35 సంవత్సరాల వయసుగల వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. అతని ఛాతీపై కవిత అని పచ్చబొట్టు ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

నంబూరులో 24 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

మండల పరిధిలోని నంబూరు గ్రామంలో 24 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు పెదకాకాని పోలీసులు సోమవారం తెలిపారు. నంబూరు నుంచి అక్రమంగా రవాణా చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఈ రేషన్ బియ్యం పట్టుకున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

తెనాలి, మారీసుపేట జూలై 8: పట్టణంలో ఆక్రమల తొలగింపు కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు కొనసాగిస్తున్నారు. బుర్రిపాలెం రోడ్డులో సోమవారం మున్సిపల్ అధికారులు డ్రెయిన్‌లపై ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ సిటీ ప్లానర్ సుధాకర్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ బి శేషన్న పర్యవేక్షణలో ఆక్రమణలను తొలగిస్తున్నామన్నారు. ఈ సందర్భంలో కొంత మంది ఆక్రమణదారులు మున్సిపల్ సిబ్బందితో వివాదానికి దిగారు. పోలీసు సిబ్బంది చొరవతో వివాదం సద్దుమణిగింది. డ్రెయిన్‌లలోని సిల్ట్‌ను, వ్యర్థాలను, ప్లాస్టిక్ వ్యర్థాలను జేసీబీల సాయంతో తొలగించారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రామచంద్రరావు, శ్రీనివాసరావు, బాజీ, మున్సిపల్, శానిటేషన్, సచివాలయ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు రెస్ట్‌రూం ఏర్పాటుచేయాలి

తెనాలి రూరల్, జూలై 8: పట్టణంలోని ఆర్టీసీ డిపోలో పనిచేసే ఉద్యోగులకు రెస్ట్‌రూంతో పాటు లాకర్లు సమకూర్చేలా కృషిచేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్‌కు పలువురు కార్మికులు వినతిపత్రం అందించారు. బస్టాండ్ పరిసరాలు వర్షం వస్తే ఆ నీటితో నిండుతుందని వాటిలో నుంచి కార్మికులు, ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. త్వరలోనే తెలిపిన ప్రతి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని మనోహర్ స్పష్టం చేశారు. సుధాకర్, కన్నా, బాబు, విజయ్‌కుమార్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆర్థిక సాయం

తెనాలి అర్బన్, జూలై 8: సమాజానికి సాయం అందించాలని బామ్మ చెప్పిన మాటలను మనుమరాళ్లు గుర్తు పెట్టుకున్నారు. ఆమె పేరిట రూ.50 వేలు సాయాన్ని సోమవారం ఇంజనీర్ చదివే విద్యార్థుల తల్లులకు అందజేశారు. నందులపేటకు చెందిన మామిడాల సీతామహాలక్ష్మికి ముగ్గురు మనుమరాళ్లు ఆమె చెప్పిన ప్రకారం బాగా చదివి ముగ్గురు ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడ్డారు. మనుమరాళ్లు వెంకటశివనీలిమ, నివేదిత, నిశాంతిలు ఆమె జ్ఞాపకార్థం ఈ సాయాన్ని అందజేస్తున్నట్లు చెప్పారు. బ్రాహ్మణ పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పురుషోత్తమశర్మ, ఎల్.లక్ష్మణరావు, రాంగోపాల్, దత్తాత్రేయశాస్త్రి పాల్గొన్నారు. అలాగే కొడవటిగంటి కుమారి ల్యాప్‌టాప్‌లు అందిస్తానని హామీ ఇచ్చారు.

తహసీల్దార్ కార్యాలయానికి 9 అర్జీలు

తెనాలి రూరల్, జూలై 8: తహసీల్దార్ కార్యాలయానికి సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 9 అర్జీలు అందినట్లు తసీల్దార్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. అందులో సర్వే-2, పట్టాదార్ పాసుపుస్తకానికి 1, పంచాయతీరాజ్‌కు సంబంధించి 1, హౌసింగ్ సంబంధించి 1, ఇతర సమస్యలతో 4 అందాయన్నారు.

అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

● సహాయ మలేరియా అధికారి ప్రభాకరరెడ్డి

తెనాలి, మారీసుపేట జూలై 8: పట్టణ ప్రజలు వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర రెడ్డి అన్నారు. స్థానిక రామలింగేశ్వరపేటలోని మమత నర్సింగ్ హోమ్‌లో సోమవారం డెంగీ, డయేరియాపై అవగాహన కార్యక్రమాన్ని మలేరియా అధికారులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సహాయ మలేరియా అధికారి ప్రభాకరరెడ్డి పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి బాల చంద్రమౌళి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ టి.రమేష్, హెల్త్ సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంటులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సభ్యులకు సత్కారం

తెనాలి, మారీసుపేట జూలై 8: రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం నూతన అధ్యక్ష, కార్యదర్శులను గణేష్ యూత్ సభ్యులు ఘనంగా సత్కరించారు. స్థానిక గంగానమ్మపేటలోని రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి కార్యాలయంలో సోమవారం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ప్రమాణస్వీకారం చేసిన ఈదర శ్రీనివాసరావు, బి మురళీకృష్ణలను అంగకుదురు గణేష్ యూత్ కన్వీనర్, టీడీపీ నాయకులు వీరవల్లి మురళి, గ్రామ ఉపసర్పంచ్ కనగాల నాగభూషణంలు దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఈదర వెంకట పూర్ణచంద్, నల్లూరి వెంకటేశ్వరావు, ఉపేంద్ర, షేక్ సలాం, ఎస్‌డీ నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గ సభ్యులను సత్కరిస్తున్న గణేష్ యూత్ కన్వీనర్ మురళి, నాగభూషణం తదితరులు

ఇక నామమాత్రపు ధరకే ఇసుక

● నూతన ఇసుక విధానంపై వినియోగదారుల్లో సంతోషం
● గత వైసీపీ ప్రభుత్వ కాలంలో భారీ ధరలతో దోపిడీ
● ఒక్క గుంటూరు జిల్లాలోనే 9లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ
● కొల్లిపరలో పర్యవేక్షించిన గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి



కొల్లిపర స్టాక్ పాయింట్‌లో రసీదును పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

తెనాలి, జూలై 8, (ఆంధ్రజ్యోతి): ఇసుక... ఉచితం... ఆ మాట వింటే ఇటు వినియోగదారుల్లో, అటు కార్మికుల్లో చెప్పలేనంత ఆనందం. పేద, మధ్యతరగతి వారి కయితే తమ సొంతింటి కల నెరవేర్చుకోటానికి వెసులుబాటు లభించిందన్న ఆశలతో కూడిన భరోసా వారి ముఖాల్లో కనిపిస్తోంది. వారందరి సంతోషం, హర్షాతిరేకాలమధ్య కూటమి ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చినట్టే సోమవారం ఉచిత ఇసుకను ప్రారంభించింది. ఎన్నికలకు ముందు ఇసుకను సామాన్యుడికి అందుబాటులోకి తీసుకొస్తామని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారని, ఆయనకు రుణపడి ఉంటామంటూ కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తుంటే, కేవలం నామమాత్రపు ఖర్చులతోనే ఇసుక అందుబాటులోకి రావటంతో వినియోగదారులు భవన నిర్మాణాలను వేగవంతం చేసేందుకు సిద్ధమవుతున్నారు. గత ప్రభుత్వ కాలంలో ఇసుక కోసం పడ్డ కష్టాలు గుర్తొచ్చి ఇప్పటికీ శాపనార్థాలు పెడుతూనే ఉండటం విశేషం. అప్పట్లో ఇసుక చిన్నపాటి నిర్మాణదారులకు అందటం కష్టమయిపోయిన విషయం తెలిసిందే. సామాన్యుడికి ఇసుక అందుబాటులోలేక, ఉన్నా అందనంత ధరతో నిర్మాణాలు ఆగిపోయి కార్మికుల పస్తులు, ఆత్మహత్యలు... ఇది గత వైసీపీ ప్రభుత్వ కాలంలో పరిస్థితి ఇది. లారీలకు లారీల ఇసుక ఎక్కడికి పోతుందో తెలియదు... స్థానికులకు కావాలంటే భారీగా చెల్లించుకున్నా అందుతుందన్న నమ్మకంలేదు. వైసీపీ నేతల గుప్పిట్లో వారు చెప్పిందే ధర. అధికారికంగా చెల్లించే ధర ఒకటయితే, దానికి రెట్టింపు నేతలకు, దళారులకు ముట్టచెప్పుకోవలసిందే. గత ఐదేళ్లుగా ఇసుక కోసం కష్టాలు పడనివారు లేరంటే అతిశయోక్తి కాదు. ఇటువంటి పరిస్థితుల్లో ఉచిత ఇసుక విధానాన్ని కొత్త ప్రభుత్వం ప్రకటించటంతో అందరిలో ఆనదం వెల్లివిరిసింది. సోమవారం గుంటూరు జిల్లా లింగాయపాలెం, తాళ్లాయపాలెం, గుండిమెడ, మున్నంగి, కొల్లిపర ప్రాంతాల్లో నిల్వఉన్న ఇసుకను ఉచిత ఇసుక కింద ఇవ్వటం మొదలుపెట్టారు. అటు బాపట్ల జిల్లాలోనూ జువ్వలపాలెంలో ఉచిత ఇసుకను మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ప్రారంభించారు. ఇటు కొల్లిపర మండలంలోనూ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ప్రారంభించారు. ఇప్పటివరకు ఇసుక అమ్మకాలు ఆగిపోయి ఉండటం, ఉచితంగా ఇసుక మొదలు కావటంతో సోమవారమే ఆయా ఇసుక డంప్‌ల దగ్గర వాహనాలు బారులుతీరాయి. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్‌కోసం ప్రయత్నాలు చేయటంతో సర్వర్ కొద్దిసేపు మొరాయించింది. అప్పటికే ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్నవారు ఇసుక డంప్‌ల దగ్గర బారులు తీరటం విశేషం.

లోడింగ్‌లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి: కలెక్టర్

కొల్లిపర, జూలై 8: ఇసుక లోడింగ్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. సోమవారం మండల కేంద్రం కొల్లిపరలో ఉన్న ఇసుక స్టాక్ పాయింట్‌ను సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఉచిత ఇసుక విధానంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మైనింగ్, పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో చర్చించారు. స్టాక్ పాయింట్‌లలో ఏమైనా సమస్యలుంటే ప్రత్యేక నెంబరు 08632234301కు ఫిర్యాదుచేసిన తక్షణమే చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు మాత్రమే ఇసుకను సప్లయ్ చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో విష్ణుప్రసాద్, మైనింగ్‌శాఖ డీడీ చంద్రశేఖర్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఈబీ సీఐ చలం, ఎస్ఐ రవీంద్రరెడ్డి, ఈవోపీఆర్‌డీ పూర్ణశంకరరావు, డీఆర్‌డీఏ ఏపీఎం ప్రయదర్శిని, ఆర్ఐ శ్రీనివాసరావు ఉన్నారు.

ఆర్టీసీని బలోపేతం చేస్తున్నాం

మంత్రి నాదెండ్ల మనోహర్



నూతన బస్సుల ప్రారంభ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, అధికారులు

తెనాలి రూరల్, జూలై 8: ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచి సురక్షితంగా సకాలంలో గమ్యస్థానాలకు చేర్చేలా సంస్థను బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. సోమవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోను మంత్రి మనోహర్ సందర్శించారు. నూతనంగా తెనాలి నుంచి పలు ప్రాంతాలకు వెళ్లేందుకు ఏర్పాటుచేసిన ఆరు బస్సులను మనోహర్ రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆర్టీసీ అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రయాణికులకు బస్టాండ్‌లలో సౌకర్యాలు కూడా అంతంతమాత్రమేనన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకోసం పనిచేస్తుందని ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా రద్దీగా ఉండే ప్రాంతాలకు నూతనంగా ఆరు బస్సులను ఏర్పాటు చేశామన్నారు. డిపో మేనేజన్ రాజశేఖర్, డీఎస్పీ రమేష్, మునిసిపల్ కమిషనర్ శేషన్న, పలువురు అధికారులు, సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సమావేశం జరిగేలా చూడండి

● సబ్ కలెక్టర్‌కు పట్టణ, పరిసర ప్రాంత సంఘసభ్యుల వినతి

తెనాలి, రూరల్ జూలై 8: విద్యుత్ వినియోగదారులకు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకునేలా ఉపయోగకరంగా ఉన్న విద్యుత్ వినియోగదారుల సమావేశాన్ని తిరిగి నిర్వహించేలా ఆదేశాలివ్వాలని తెనాలి పట్టణ, పరిసర ప్రాంత అభివృద్ధికమిటీ అధ్యక్షుడు దరిశి శివకోటేశ్వరరావు సబ్‌కలెక్టర్ కార్యాలయ అధికారులను కోరారు. సోమవారం పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు పట్టణ, పరిసర ప్రాంత సంఘ సభ్యులతో హాజరైన దరిశి శివకోటేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా నూతనంగా వచ్చిన విద్యుత్ డీఈ విద్యుత్ వినియోగదారుల సమావేశాన్ని నిర్వహించడం లేదని ఆరోపించారు. విద్యుత్ వినియోగదారుల సమావేశం నిర్వహిస్తే ఆ సమావేశానికి డివిజన్‌లోని అన్ని శాఖల విద్యుత్ అధికారులు ఒకే చోట హాజరవుతారని ఫలితంగా సమస్యలు అక్కడ వారి దృష్టికి తీసుకువెళితే ఆ శాఖ అధికారి మినిట్‌బుక్‌లో నమోదు చేసుకుని వారం రోజుల లోపే పరిష్కరించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఇంత ఉపయోగకరంగా ఉన్న సమావేశాన్ని సంవత్సర కాలంగా విద్యుత్ శాఖ డీఈ నిర్వహించకపోవడంతో వినియోగదారుల సమస్యల పరిష్కారం తలకు మించిన భారంగా మారిందన్నారు.సబ్‌కలెక్టర్ చొరవచూపి తిరిగి సమావేశం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రావూరి శివశంకరరావు, అబ్దుల్ ఆరీఫ్, సోమయ్య శాస్త్రి, వాకా పేరిరెడ్డి, కే. సత్యనారాయణ, పూలా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన నాటికల పోటీలు ప్రారంభం

తెనాలి అర్బన్, జూలై 8: కళలను కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని మహిళా కమిషన్ మాజీ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి చెప్పారు. రోటరీ క్లబ్, ఈదర రామారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆహ్వాన నాటికల పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో పోటీలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ట్రస్ట్ అధ్యక్షుడు ఈదర వెంకటపూర్ణచంద్ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ, నేటి ఆధునిక ప్రపంచంలో రంగస్థల కళలకు ఆదరణ తగ్గుతుందన్నారు. దాతలు, సంస్థలు సహకారంతో సమాజంలో ఉన్న అసమానతలను, రుగ్మతలను రూపుమాపి ప్రజలను చైతన్యపరిచే రంగస్థల కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రోటరీ క్లబ్ ప్రముఖ సేవకుడు అన్నే రత్నప్రభాకర్‌కు రోటరీ పితామహుడు పాల్‌హారీస్ పురస్కారంతో ఘనంగా సన్మానించారు. పావులూరి రాంబాబు, నల్లూరి వెంకటేశ్వరరావు, గుత్తా వెంకటరత్నం, కన్నెగంటి మురళీకృష్ణ, ఈదర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మొదటి రోజు నాటికలు ఇంద్రప్రస్థం, స్వప్నం రాల్చిన అమృతం, అందిన ఆకాశం నాటికలు ఆకట్టుకున్నాయి.

బాల్య వివాహాలను అరికడదాం

పొన్నూరు టౌన్, జూలై 8: బాల్య వివాహాలను అరికట్టి ఆడపిల్లలను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్ని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో ఎస్.వెంకటరమణ అన్నారు. కిషోర బాలికల బాల్య వివాహాల నిరోధంపై సోమవారం అవగాహన సదస్సు జరిగింది. ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు కిషోర బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దశావతార వెంకన్నకు ఆషాడం పట్టి

పెదకాకాని, జూలై 8: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుటి ఉన్న దశావతార వెంకన్న స్వామికి ఆషాడమాసం సందర్భంగా గుంటూరుకు చెందిన సునంద మిత్ర బృందం అషాడ పట్టి సోమవారం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లింగమనేని పూర్ణ భాస్కరరావు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

తెనాలి అర్బన్, జూలై 8: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని రణరంగ్ చౌక్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తాడిబోయిన రాధిక, పార్టీ నాయకులు తాడిబోయిన రమేష్, దేసు శ్రీనివాసరావు, మాలేపాటి హరిప్రసాద్, బూరెల దుర్గాప్రసాద్, గుంటూరు కృష్ణ, కఠారి హరీష్, గొడవర్తి హరేరామ్ తదితరులు పాల్గొన్నారు. మారీసుపేట కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు, పార్టీ నాయకులు పొన్నూరు శశి, రవికుమార్, బుల్లియ్య, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కొండవీటి సేవా సమితి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. పేరం సంజీవరెడ్డి, మెట్టు శ్రీనివాసరావు, చెన్నారెడ్డి, గోపి శ్రీనివాసరావు, పేరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● పొన్నూరు టౌన్: పొన్నూరు పట్టణ, మండలంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు కాంగ్రెస్, వైసీపీ ఆధ్వర్యంలో జరిగాయి. కాంగ్రెస్ ఇన్‌చార్జి జక్కా రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వైసీపీ ఇన్‌చార్జి అంబటి మురళి ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

● కొల్లిపర, జూలై 8: వల్లభాపురం, మున్నంగి, గుదిబండివారిపాలెం, చివలూరు, పాతబొమ్మువానిపాలెం, సిరిపురం తదితర గ్రామాల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ భీమరపు పద్మావతి, సర్పంచ్‌లు పిల్లి రాధిక, అరుణాబాయ్, ఉపసర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి, నాయకులు నెర్ల కుటుంబరెడ్డి, ఈదా హర్షవర్ధన్‌రెడ్డి, ఈమని హరికోటిరెడ్డి, అవుతు బసవప్పన్నారెడ్డి, కల్లం వీరారెడ్డి, జొన్నల శివారెడ్డి, గుడ్‌విల్ కృష్ణారెడ్డి, భట్టిప్రోలు శ్రీనివాసరావు, పిల్లి గంగాధర్, ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆషాడ పూజలు ప్రారంభం

పొన్నూరు టౌన్, జూలై 8: పట్టణంలోని నిడుబ్రోలులోని డిల్లీ పొలాక్షమ్మ ఆలయంలో సోమవారం ఆషాడ మాస పూజలు ప్రారంభమయ్యాయి. ఆషాడమాస ప్రారంభం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి ఆలయంలో కొలువుతీరిన పొలాక్షమ్మకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆషాడ శ్రావణ మాసాల్లో జరిగే ప్రత్యేక పూజల కోసం ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లను చేశారు. పూజా కార్యక్రమాలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.



అధికారులతో సమీక్ష జరుపుతున్న ఎమ్మెల్యే నసీర్

సంక్షేమ పథకాలను సక్రమంగా అందించండి

● తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

గుంటూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): పేదలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా అధికారుల చర్యలు తీసుకోవాలని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో సాంఘిక, బీసీ, గిరిజన సంక్షేమ, ఎస్టీ, ఎస్సీ బీసీ కార్పొరేషన్ జిల్లా అధికారులతో సోమవారం ఆయన సమీక్షా నిర్వహించారు. ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ స్కూల్ బిల్డింగును మాజీ ఎమ్మెల్యే ముస్తఫా గాలికి వదిలేసాడని, ఆరు నెలల్లో పూర్తిచేసి అందించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి మధుసూదన్‌రావు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శిరీష, బీసీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీబాయి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ప్రేమకుమారి, రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్ పద్మజా పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

పారిశుధ్య కార్మికులకు అండగా ఉంటా

● పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులకు అన్ని విధాలా అండగా ఉంటానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి హామీఇచ్చారు. పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆమెను పలువురు పారిశుధ్య కార్మికులు కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్ట లేమని, వారు లేనిదే ప్రజారోగ్యం లేదన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో కార్మికుల సమస్యలు అన్ని పరిష్కారం అవుతాయని ఆమె భరోసానిచ్చారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరిస్తా ..

దివ్యాంగ పింఛనుదారులను గత ప్రభుత్వం అన్యాయంగా తొలగించడం హేయమయిన చర్య అని గళ్ళా మాధవి విమర్శించారు. నియోజకవర్గంలోని క్యాంపు కార్యలయంలో సోమవారం ఆమె ప్రజాసమస్యలు, వినతి పత్రాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాసమస్యలతో పాటు పెన్షన్ల తొలగింపు వినతిపత్రాలు అధికంగా వచ్చాయని తెలిపారు. బాధితుల వినతులు పరిశీలించి, అర్హులైనవారికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు.

టైపురైటింగ్, షార్ట్‌హ్యాండ్ ఇనిస్టిట్యూట్స్ అసోసియేషన్ నేతల వినతి

తమ సమస్యలు పరిష్కరించాలని టైపురైటింగ్ అండ్ షార్ట్‌హ్యాండ్ ఇనిస్టిట్యూట్స్ అసోసియేషన్ నేతలు ఎమ్మెల్యే గళ్లా మాధవికి సోమవారం వినతి పత్రం అందజేశారు. సమావేశంలో ప్రధానకార్యదర్శి మూర్తి, జోనల్ కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఓంకార్స్ రాము, స్వర్ణప్రతాప్, సాయిప్రియ జగదీశ్ వల్లి శరవణ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఇసుక పాలసీ హర్షణీయం

● గృహ నిర్మాణాలు పుంజుకుంటాయని ఆశిస్తున్నాం

● నేషనల్ రియల్‌ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ క్యాపిటల్ జోన్ అధ్యక్షుడు నాగ వంశీ

గుంటూరు(కార్పొరేషన్), జూలై 8 : చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీమేరకు నూతన ఇసుక పాలసీ విధానాన్ని తీసుకురావడం హర్షణీయమని నేషనల్ రియల్‌ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ క్యాపిటల్(నరేడ్కో) జోన్ అధ్యక్షులు పెరవలి నాగ వంశీ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేసిన ఇసుక పాలసీతో ఐదేళ్లపాటు రియల్ ఎస్టేట్ బిల్డర్ అసోసియేషన్ వారితో పాటు. గృహాలు నిర్మాణం చేపట్టే ప్రతి పేదవాడు తీవ్రంగా నష్టపోయారన్నారు. రాష్ట్రంలో నిర్మాణ రంగాలతో పాటు వివిధ వృత్తులవారు, సిమెంటు, ఐరన్ పరిశ్రమల వారు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రస్తుత ఉచిత ఇసుక పాలసీ విధానంతో ప్రతి సామాన్యుడికి ఇసుకను అతి తక్కువ ధరకు అందేలా చేయటం ఎంతో గొప్ప విషయమన్నారు. ఇందుకుగాను ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఆర్గనైజేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రకటన ఇచ్చిన వారిలో నరేడ్కో కార్యదర్శి వి శ్రీనాథ్, వై దుర్గాప్రసాద్, ఎస్ మధుసూదన్‌రెడ్డి, ఎన్.శ్రీనివాస్‌కుమార్, కే.హరి శంకర్ రెడ్డి, గద్దె తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

భువనమ్మను అవమానించిన

వలల్లభనేని వంశీని అరెస్ట్ చేయాలి

● గుంటూరులో మీడియాతో మేయర్ మనోహర్ నాయుడు

గుంటూరు (కార్పొరేషన్), జూలై 8 : అసెంబ్లీలో నారా భువనేశ్వరి పట్ల అవమానకరంగా మాట్లాడిన గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తక్షణమే చేయాలని గుంటూరు నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు తెలిపారు. సోమవారం గుంటూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా వల్లభనేని వంశీ చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలాగా ఉన్నాయన్నారు. భువనమ్మ తల్లి పట్ల ఆ విధంగా వ్యాఖ్యానించటం ఎంతో బాధాకరమైన విషయమని ఆయన తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైన రోజు జూన్ 4న మధ్యాహ్నం మూడు గంటలకు ఆంధ్ర పోలీసులు వంశీని కోదాడ దాటించారని, అక్కడి నుంచి అదే రోజు రాత్రి మూడు గంటలకు హైదరాబాద్ నుంచి అమెరికా వెళ్లిపోయారని తెలిపారు. ఎన్నికల ముందు రెడ్ పుస్తకంలో నోట్ చేసుకున్నాం అన్న లోకేశ్, చంద్రబాబునాయుడులు వంశీ విషయంలో ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వైసీపీకి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీలపై దాడులు చేస్తున్నారని, కేసులు పెడుతున్నారని అన్నారు. కానీ అసెంబ్లీ సాక్షిగా అవమానకరంగా మాట్లాడిన వంశీని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు, లోకేశ్‌లు స్పందించి అమెరికాలో ఉన్న వల్లభనేని వంశీకి రెడ్ కార్నర్, లుక్ అవుట్ నోటీసులు జారీ చేయించాలని, తక్షణమే ఇండియాకు పిలిపించాలని మనోహర్ కోరారు. అసెంబ్లీలో మహిళలపట్ల ఆ విధంగా మాట్లాడటం తోనే వైసీపీలోని కొందరు నాయకులు పట్ల ప్రజలకు వ్యతిరేక భావం కలిగిందన్నారు. ఇప్పటికైనా వంశీని అరెస్ట్ చేస్తేనే మరో మహిళపట్ల ఎవరు ఆ విధంగా మాట్లాడకుండా ఉంటారన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు, జూలై 8: విద్యుత్ లైన్‌ల నిర్వహణలో భాగంగా మంగళవారం ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నాగలక్ష్మీ నగర్, యానాది కాలనీ, గొలుసు కొండలరావునగర్, ముగ్దుం నగర్, దుర్గా నగర్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు గుంటూరు టౌన్-4 డిఈఈ పీహెచ్‌ఖాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉపకార వేతనాలు పంపిణీ

గుంటూరు సిటీ, జూలై 8 : నగరం లోని 25 మంది పేద విద్యార్థులకు ది గుంటూరు ఐరన్, హార్డ్వేర్, పెయింట్స్ మర్చంట్స్ అసోసియేషన్ తరపున ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. బ్రాడీపేట లోని అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు. అనంతరం అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కొప్పు రావూరి నాగార్జున ప్రసాదు, అధ్యక్షుడిగా కొమ్మినేని సీతారామయ్య, ఉపాధ్యక్షుడుగా తాడికొండ శ్రీనివాసరావు, కార్యదర్శిగా కోట దుర్గారావు, సహాయ కార్యదర్శులను కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

పని ప్రదేశాల్లో మహిళలకు భద్రత కల్పించాలి

● కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

● మహిళలపై లైంగిక హింస, వేధింపుల నివారణపై అవగాహన



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు సిటీ, జూలై 8 : పని ప్రదేశాల్లో మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలపై లైంగికహింస, వేధింపులు (నివారణ, నిషేధం)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి స్థానిక ఫిర్యాదుల కమిటీ, ఆంతరంగిక ఫిర్యాదుల కమిటీల ఉద్దేశ్యం కమిటీ సభ్యుల నియామకము, పని ప్రదేశం అంటే ఏమిటి, అంతరంగిక ఫిర్యాదుల కమిటీ ఎంక్వయిరీ విధివిధానాలు, కమిటీ కాల పరిమితి, ఏదైనా ఫిర్యాదు నమోదైతే ఎంక్వయిరీ, విధించు శిక్షలు, బాధితులకు ఎటువంటి సహాయ సహకారాలు లభిస్తాయి వంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. స్థానిక ఫిర్యాదుల కమిటీ, అంతర్గత ఫిర్యాదుల కమిటీ గూరించి ప్రతి అధికారి అవగాహన కలిగి ఉండాలని, తమ కార్యాలయాల్లో మహిళలకు సురక్షిత పని వాతావరణం కలిగించేటట్లుగా వ్యవహరించాలని ఆదేశించారు.

జిల్లాలో మహిళల పని ప్రదేశాలలో అంతరంగీక ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ నాగలక్ష్మి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ శిక్షణా, అవగాహన కార్యక్రమంలో లీగల్ కౌన్సిలర్ విజయలక్ష్మి పీపీటీ చట్టంలోని అన్ని అంశాలను కూలంకుషంగా వివరించారు.

కార్యక్రమంలో మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారి ఉమాదేవి, జడ్పీ డిప్యూటీ సీఈవో మోహన్ రావు, డీఆర్డీఏ, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్, వేణుగోపాల్, డీఎం హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి, పంచాయతీరాజ్ ఎస్ఈ గుర్రం బ్రహ్మయ్య, సీపీవో శేషశ్రీ, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూధన్, డీఈవో శైలజ, జిల్లా ఉపాధి అధికారి రఘు, జీజీహెచ్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ జేడీ నున్న వెంకటేశ్వర్లు, ఎల్డీఎం మహీపాల్‌రెడ్డి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాల పేర మోసం

● గ్రీవెన్స్‌లో ఎస్పీని ఆశ్రయించిన బాధితులు

గుంటూరు, జూలై 8 : ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని తమనుంచి డబ్బులు తీసుకొని మోసం చేశాడంటూ పాతగుంటూరుకు చెందిన బాధితులు సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు.. పాత గుంటూరుకు చెందిన తాడికొండ వైష్ణవి అనే యువతికి దేవర పల్లి రత్నం అనే వ్యక్తి ద్వారా స్తంభాలగరువుకు చెందిన ఐలా సాంబశివ పరిచయమయ్యాడు. కలెక్టరేట్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఆమె నుంచి రూ. 2.5 లక్షలు తీసుకున్నాడు. అలాగే పాత గుంటూరు చెందిన దండే కాశీకృష్ణ అనే యువకుడికి బ్యాక్‌లాగ్ పోస్ట్ ఇప్పిస్తానని చెప్పి రూ. 3.5 లక్షలు తీసుకున్నాడు. డబ్బులు తీసుకొని సుమారు మూడేళ్లు గడుస్తున్నా ఇంతవరకు ఉద్యోగం రాక పోగా తమ డబ్బు తమకు తిరిగి ఇవ్వాలని అడుగుతుంటే ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడని బాధితులు ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

క్యాటరింగ్ కాంట్రాక్టు పేరుతో ఘరానా మోసం

వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో క్యాటరింగ్ కాంట్రాక్ట్ ఇస్తానని ఓ సైబర్ నేరగాడు వరుస మోసాలకు పాల్పడుతున్నాడు. దీంతో నగరంలోని కొత్తపేట గణేష్‌రావు వీధికి చెందిన బీ.హరిబాబు అనే క్యాటరింగ్ నిర్వాహకుడు సోమవారం ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించాడు. ఈనెల 3న వెలగపూడి సచివాలయం నుంచి అని చెప్పి ఓ వ్యక్తి తనకు ఫోన్‌చేసి సచివాలయంలో ఎమ్మెల్యే, ఎంపీలకు భోజన, ఫలహారాలు అందించే కాంట్రాక్టు ఉందని చెప్పాడన్నారు. ఇందుకు గాను వెండర్ కోడ్ తీసుకోవాలని చెప్పాడన్నారు. వెండర్ కోడ్ లేకుండా ఆహార పదార్థాలులోనికి అనుమతించరన్నారు. కోడ్ కావాలంటే రూ.25 వేలు డిపాజిట్ చేయాలని చెప్పాడన్నారు. తన పేరు కే.మనోహర్ అని, ముఖ్యమంత్రి కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పనిచేస్తున్నట్టు చెప్పాడన్నారు. మరో వ్యక్తి తన పేరు సంపత్ రెడ్డి అని తాను ఏపీ స్టేట్ వెండర్‌నని చెప్పాడన్నారు. ఈ నెల 3న ముందుగా రూ.25 వేలు డిడి తీయాలని చెప్పారన్నారు. దీంతో తాను బ్యాంకుకు వెళ్ళగా డీడీ తీస్తే సమయం సరిపోదని తాను చెప్పిన అకౌంట్‌కు రూ.25 వేలు పంపమని చెప్పడంతో ఆయన చెప్పిన ఇమ్మండి ప్రసాద్ అనే వ్యక్తి ఎకౌంటుకు నగదు పంపానన్నారు. ఆ తర్వాత తనను సచివాలయంకు రమ్మని చెప్పగా తాను వెళ్ళగా ఆయన కనిపించలేదన్నారు. తీరా విచారిస్తే తాము మోసపోయినట్లు అర్థమైందన్నారు. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి, సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఈ ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు హరిబాబు కోరారు.

తప్పుడు రిజిస్ట్రేషన్..

సికింద్రాబాద్‌లో ఉంటున్న జంపని నాగరాజు కుమారికి గోరంట్లలో 222 చదరపు గజాల ఖాళీ స్థలం ఉంది. ఆ స్థలాన్ని నాగరాజ కుమారికి ఆమె సోదరుడు శ్రీనివాస శర్మ 2008 డిసెంబర్ 26న గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా స్థల యజమానులు ఇక్కడ అందుబాటులో లేకపోవడంతో ల్యాండ్ మాఫియా ముఠా కన్ను ఆస్థలంపై పడింది. ఆస్థలం ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయాయని నల్లపాడు పోలీస్ స్టేషన్ నుంచి సీఐ రాంబాబు పోలీస్ సర్టిఫికెట్ తీసుకున్నారు. అనంతరం నాగరాజుకుమారి స్థానంలో మరో మహిళను తీసుకెళ్లి నకిలీ ఆధార్ కార్డు సృష్టించి విజయవాడ సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామానికి చెందిన సోమిశెట్టి లీలా సుబ్రహ్మణ్యం పేరుతో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించి తన భూమిని కాజేయాలని చూస్తున్నారని బాధితురాలు వాపోయింది. ఈమోసంలో అటు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, ల్యాండ్ మాఫియా కుమ్మక్కైనట్లు ఆమె ఫిర్యాదు చేశారు.

బీజేపీ బలోపేతానికి కృషి

● డాక్టర్ శనక్కాయాల ఉమాశంకర్

గుంటూరు(తూర్పు), జూలై 8: రాజమండ్రిలో సోమవారం ప్రారంభమైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి గుంటూరు తూర్పు కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ హాజరయ్యారు. అయనతో పాటు డాక్టర్ శనక్కాయల అరుణ, అసెంబ్లీ పరిధిలోని పలు మండలాల అధ్యక్షులు దుర్గా ప్రసాదు, బత్తిన రామకృష్ణ, శ్రీను, రమణ, శ్రీనివాస్ పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరీ అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశాల్లో గుంటూరులో బీజేపీ బలోపేతానికై రూపొందించిన కార్యచరణపై ఆమెతో డాక్టర్ ఉమాశంకర్ చర్చించారు. నగరంలో బీజేపీ సభ్యత్వాన్ని ముమ్మరంగా పెంచుతామని, పార్టీ సిద్ధాంతాలను, కార్యాచరణను శ్రేణులకు వివరించి కార్యక్రమాలు చేపడతామని డాక్టర్ ఉమాశంకర్ తెలిపారు.

విద్యాశాఖ వెబ్‌సైట్‌లో

ఎన్ఎంఎంఎస్ మెరిట్‌కార్డులు

గుంటూరు(విద్య), జూలై 8: రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన జాతీయ ఉపకారవేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్)లో ఎంపిక అయిన విద్యార్థుల మెరిట్‌కార్డ్‌లు విద్యాశాఖ వెబ్‌సైట్ www.bse.ap.gov.inలో అందుబాటులో ఉన్నట్లు జిల్లా విద్యాశాకాధికారి పీ. శైలజ సోమవారం ఒక ప్రకనలో పేర్కొన్నారు. ఎంపిక అయిన విద్యార్థులు వెంటనే www.scholarships.gov.in అనే వెబ్‌సైట్‌కు వారి పేరు, పుట్టిన తేదీ, తండ్రి లేదా తల్లి పేరు మొదలగు వివరాలు, వారి ఆధార్ కార్డ్ పైన ఉన్న విధంగానే (ఒక్క అక్షరం కూడా తేడా లేకుండా) సరి చూసుకోవాలని పంపాలని సూచించారు. ఈసంవత్సరం ఆగస్టు 31 లోపు దరఖాస్తు సమర్పించి, సంబంధిత పాఠశాల నోడల్ ఆఫీసర్, జిల్లా నోడల్ ఆఫీసర్ లాగిన్‌ల ద్వారా అప్రూవల్ చేయించుకోవాలని తెలిపారు. ఇతర వివరాల కోసం సంబంధిత పాఠశాల హెచ్‌ఎంను సంప్రదించాలని డీఈవో సూచించారు.



కొరిటెపాడు వాకింగ్ ట్రాక్‌లో పైపు లైను లీకుతో తాగునీరు వృథాగా పోవడమే కాకుండా, వాకర్స్‌కూ అసౌకర్యం ఏర్పడుతున్నట్లు సోమవారం ఆంధ్రజ్యోతిలో వెలువడిన కథనానికి గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది స్పందించారు. వెంటనే పైప్ లైన్‌కు మరమ్మతులు నిర్వహించారు. తాగు నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకున్నారు.

- గుంటూరు(కార్పొరేషన్).

వైఎస్సార్‌కు వైసీపీ నేతల ఘన నివాళులు

గుంటూరు, జూలై 8: మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్య క్రమాలను వైసీపీ, కాంగ్రెస్ నేతలు సోమవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా రాజీవ్‌గాంధీభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి గారా ఉషారాణి, ఉడా మాజీ ఛైర్మన్ వణుకూరి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నేతలు కొరివి వినయ్‌కుమార్, అంబటి రత్తయ్య, పలువురు వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

బృందావన్ గార్డెన్స్‌లోని వైసీపీ జిల్లా కార్యా లయంలో మేయర్ కావటి మనోహర్ నాయుడు, వైసీపీ జిల్లా అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, మాజీ మంత్రి విడదల రజనీ, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, సీతారామాంజనేయులు, డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు, అంగడి శ్రీనివాసరావు పలువురు వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. సంగడిగుంట లాంచెస్టర్ రోడ్డు సెంటర్‌లో నున్న వైఎస్ఆర్ విగ్రహానికి వైసీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త నూరిఫాతిమా, నేతలు మద్దిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి తదితరులు నివాళులర్పించారు. వైసీపీ మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు షేక్ గౌస్ ఆధ్వర్యంలో శ్రీనివాసరావుపేట 60 అడుగుల రోడ్డులో వైఎస్సార్ జయంతి నిర్వహించారు.



నివాళులర్పిస్తున్న నూరిఫాతిమా తదితరులు

కార్పొరేషన్‌లో జీపీఆర్ఎస్‌కు 76 ఫిర్యాదులు

గుంటూరు(కార్పొరేషన్), జూలై 8 : గుంటూరు నగరపాల సంస్థలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 76 ఫిర్యాదులు అందాయని అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 28, ఇంజినీరింగ్ విభాగం 24, రెవెన్యూ విభాగం 11, ప్రజారోగ్య విభాగం 8, అకౌంట్స్ విభాగం3, పరిపాలన విభాగానికి సంబందించి 2 ఫిర్యాదులు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.